నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 31-8-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :30 సంచిక:24 పేజీలు:6 వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

పాటకు దండం
ఆహార్యానికి దండం
జనం దండాలు.

మెండుగా డబ్బు
దండిగా చదువులు
సున్నాకు సున్నా

దైవ దర్శనం
బోనులోన చిరుత
నైవేద్యం పాప.

సభోపర్వాలు
నాయకుల మాటలు
విన ముచ్చట.

చంద్రమండలం
విక్రం పాదాలకింద
దేశ ధీ శక్తి

– రేడియమ్
సెల్: 9291527757

శ్రీనిజాయి

ఓ మామా చందమామ
వింటావా మా కథ !
స్నేహాన్ని వదలకుండా
కడతామోచ్ నీ జత !.

చందమామ గుట్టు కొరకు
ఇస్రో చేసిన సాహసం !
ప్రాణవాయువు ఉందటోచ్
అక్కడే మన నివాసం !

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

ప్రధాని మోదీకి రాఖీ కట్టిన స్కూల్ విద్యార్థినులు..

న్యూఢిల్లీ, ఆగష్టు 30: ప్రధాని మోదీ ఇవాళ రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఢిల్లీలోని ఓ స్కూల్‌లో ప్రధాని మోదీకి పిల్లలు రాఖీ కట్టారు. చిరునవ్వులు చిందిస్తూ.. చిన్నారులు ఎంతో ప్రేమతో మోదీకి రాఖీ కట్టారు. రాఖీలు కట్టే సమయంలో ఆ విద్యార్థినుల పేర్లు, క్లాస్ ఏంటో ప్రధాని అడిగి తెలుసుకున్నారు. ఓ చిన్నారి సంతోషం ఆపుకోలేక ప్రధాని మోదీ చంపపై ముద్దు పెట్టింది. స్కూల్‌గర్ల్స్, టీచర్‌తో ప్రధాని గ్రూపు ఫోటో దిగారు. కొన్ని రాఖీలపై ప్రధాని మోదీ బొమ్మ కూడా ఉంది. ఉత్తరాదిలో కొన్ని రాష్ట్రాల్లో ఇవాళ రాఖీ పండుగ జరుపుకుంటున్నారు. దేశ సరిహద్దుల్లో జవాన్లకు రాఖీలు కడుతున్నారు.

రక్షాబంధన్ నేపథ్యంలో ప్రధాని మోదీ దేశ ప్రజలకు సందేశం ఇచ్చారు. అన్నాచెల్లెల మధ్య ఉన్న అమితమైన ప్రేమకు రాఖీ నిదర్శనంగా నిలుస్తుందని మోదీ అన్నారు. ఇవాళ తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఆయన ట్వీట్ చేశారు. రాఖీ పండుగ మన పవిత్ర సంస్కృతికి ప్రతిబింబిస్తుందన్నారు. ప్రజల మధ్య బంధాన్ని, సౌభాతృత్వాన్ని పెంపొందిస్తుందన్నారు.

మంత్రి కొప్పుల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

జగిత్యాల, ఆగష్టు 30: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జిల్లాలోని వెల్లటూర్ మండలం జగదేవ్‌పేట గ్రామానికి చెందిన పలువురు మహిళలు బుధవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి సమక్షంలో మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలకు చోటులేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలన్నారు.ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీ గా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్, వెల్లటూర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

వ్యవసాయం ఒక పరిశ్రమగా వర్ధిల్లాలి : మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 30:తెలంగాణ వ్యవసాయాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. సాగులో ఆధునిక పద్ధతులను అధ్యయనం చేసేందుకు అమెరికాలోని అయోవా రాష్ట్రంలోని లాంగ్ వ్యూ ఫార్మ్ అనే భారీ వ్యవసాయ క్షేత్రాన్ని మంత్రి బృందం రెండో రోజు పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భవిష్యత్ తరాలు వ్యవసాయాన్ని వృత్తిగా స్వీకరించే పరిస్థితులు రావాలన్నారు.

అమెరికాలో వ్యవసాయ పరిస్థితులు భారతదేశ వ్యవసాయంతో పోలిస్తే కొంత భిన్నం. ఇక్కడ భారీ కమతాలు, మానవ వనరుల కొరత వలన పెద్ద ఎత్తున యాంత్రీకరణ అనివార్యమైంది. ఇక్కడి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు కూడా మనదేశానికి భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఇక్కడి రైతులు కొంత కార్పొరేటీకరణ వల్ల ప్రభుత్వం మీద పెద్దగా ఆధారపడటం లేదని, అధ్యయనంలో తేలిందననారు. తెలంగాణలో చిన్న కమతాలు ఎక్కువ కాబట్టి భారీ యంత్రాల వినియోగం వ్యక్తిగత స్థాయిలో సాధ్యపడదు.

యంత్ర పరికరాలను పరిశీలిస్తున్న మంత్రి

అందుకే రైతులు సహకార సమాఖ్యలుగా సంఘటితమై యాంత్రీకరణ ఫలాలు అందుకోవాలన్నారు. సహకార వ్యవస్థ బలోపేతం అయితేనే భవిష్యత్‌లో కార్పొరేట్లకు ధీటుగా నిలబడటం సాధ్యపడుతుంది. సహకార శక్తి సంఘటితం అయితే ఏ కార్పొరేట్ శక్తి కూడా దాని ముందు నిలవలేదని స్పష్టం చేశారు. సహకార సంఘాలను విజయవంతంగా ఎలా నడపాలో మహారాష్ట్ర చక్కెర రైతుల అనుభవం నుంచి, తెలంగాణ ముల్కనూరు సహకార సంఘాల నుంచి నేర్చుకోవాలని యాంత్రీకరణలో భాగంగా ప్రతి గ్రామంలో యంత్ర పరికరాలను చౌకగా అద్దెకు ఇచ్చేలా ఊబర్రైజేశన్ ఆఫ్ అగ్రికల్చర్ గురించి చర్చ జరగాలన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రైతాంగం కూడా యంత్ర శక్తిని విరివిగా వినియోగించుకోవడానికి అవసరమయ్యే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో శాస్త్ర సాంకేతిక విషయాల్లో జరుగుతున్న అభివృద్ధిని తెలంగాణ రైతులకు అందచేయడమే అమెరికా పర్యటన ప్రధాన లక్ష్యం అన్నారు.

అనంతరం ఇల్లినాయిస్ రాష్ట్రంలోని డికెటర్ నగరంలో ఫార్మ్ ప్రోగ్రెస్ షో కు హాజరై ప్రపంచంలోనే అతి పెద్దదైన ఈ ఫార్మ్ ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఇస్టా అధ్యక్షుడు, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ కేశవులు, తెలంగాణ డిజిటల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లాలో ఏనుగు బీభత్సం - దంపతులు మృతి

చిత్తూరు,ఆగష్టు 30: చిత్తూరు జిల్లాలో ఏనుగు బీభత్సం సృష్టించింది. గుడిపాల మండలంలోని 190 రామాపురం, సీకే పల్లిలో ముగ్గురిపై దాడి చేసింది. 190 రామాపురంలో దంపతులపై దాడి చేసి చంపేసింది..

పొలంలో గడ్డి కోసేందుకు వెళ్లిన దంపతులు వెంకటేశ్ (50), సెల్వి (48)పై దాడి చేయడంతో వారిద్దరూ ఘటనాస్థలంలోనే మృతిచెందారు.మరోవైపు సీకే పల్లికి చెందిన సుధాకర్ తోటలో ఏనుగు తిరుగుతుండటాన్ని గమనించి బసవాపల్లి ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు కార్తీక్ వెళ్లగా అతడిపై దాడి చేసి దంతాలతో పొడిచింది. తీవ్రంగా గాయపడిన యువకుడిని వేలూరు సీఎంసీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కార్తీక్ ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు.

ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి రెండో విడత కౌన్సెలింగ్ నోటిఫికేషన్ విడుదల

వరంగల్, ఆగష్టు 30:ప్రభుత్వ ప్రైవేటు వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా ఎంబీబీఎస్ ప్రవేశాలకు రెండవ విడత కౌన్సిలింగ్ నోటిఫికేషన్ ను కాళోజి వైద్య ఆరోగ్య విశ్వవిద్యాలయం విడుదల చేసింది. మొదటి విడత అనంతరం ఖాళీగా ఉన్న సీట్ల ను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. కళాశాల వారిగా సీట్ల ఖాళీల వివరాలను వెబ్ సైట్ లో పొందుపరిచారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల తేదీ 1వ తేదీ మధ్యాహ్నం 1 గంట వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.knruhs.telangana.gov లో మాడవచ్చని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే వార్డు ఆఫీసులు : మంత్రి తలసాని

హైదరాబాద్, ఆగష్టు 30: ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం GHMC ఆధ్వర్యంలో వార్డు ఆఫీసులను ఏర్పాటు చేసిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. బుధవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ఎంజి రోడ్డులో రాంగోపాల్ పేట డివిజన్ వార్డు ఆఫీస్, ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని భోలక్‌పూర్‌లో స్థానిక ఎంఎల్ఏ ముఠా గోపాల్‌తో కలిసి వార్డు ఆఫీస్, అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలోని తిలక్‌నగర్‌లో స్థానిక ఎంఎల్ఏ కాలేరు వెంకటేష్‌తో కలిసి వార్డు ఆఫీస్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన తమ సమస్యల పరిష్కారం కోసం వేరు వేరు ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. వార్డు ఆఫీస్ వ్యవస్థ వలన GHMC పరిధిలోని GHMC ఎలక్ట్రికల్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్ తదితర శాఖల అధికారులు అంతా ఒక్క చోట ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులకు కూడా ప్రజల నుంచి వచ్చే సమస్యలపై సకాలంలో స్పందించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. GHMC పరిధిలోని 150 డివిజన్ లలో డివిజన్ కు ఒకటి చొప్పున గతంలో 137 వార్డు ఆఫీసులను ప్రారంభించడం జరిగిందని, మిగిలిన 13 ఆఫీసులను ఈరోజు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు.

ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నల్లగొండ, ఆగష్టు 30: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం ఉచారాల జర్పుల తండాకు చెందిన 60 కుటుంబాలు దేవరకొండ శాసన సభ్యుడు రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని అని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.

పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది అని ఆయన అన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీది అని ఆయన అన్నారు. గిరిజనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు.

రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎంబెరి రెడ్డి, కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బిక్కు నాయక్, జైహింద్ రెడ్డి, దాసు,చందు, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్- ఏసీపీ కిరణ్ కుమార్

నిజామాబాద్, ఆగష్టు 30: నేరాలను నియంత్రించేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. ఇవాళ తెల్లవారు జామున నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 3టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాముల బస్తీ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహిం చారు. నిజామాబాద్ ఏసిపి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ సీఐ నరహరి నేతృత్వంలో కాలనీలోని అనుమానాస్పద వ్యక్తుల వద్దకు వెళ్లి వారి వివరాలను, గుర్తింపు కార్డులను అడిగి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ? ప్రతి ఒక్కరూ తమ కాలనీలో అనుమానాస్పద వ్యక్తులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. కొత్తవారు, గుర్తు తెలియని వ్యక్తులు తమ ఇండ్లలో అద్దె కోసం వస్తే పోలీసులకు సమాచారం అందించాలని, వారి వద్ద సరైన గుర్తింపు కార్డులను పరిశీలించే తమ ఇళ్ళను అద్దెకు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా సరైన ధ్రువపత్రాలు లేని, నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలను పోలీసులు అధీనంలోకి తీసుకున్నారు. పలు ఇళ్లలో తనిఖీలు చేపట్టి మారనాయుధాలు ఉన్నాయా అని పరిశీలించారు. సరైన ధృవపత్రాలు నెంబర్ ప్లేట్లు 30 ద్విచక్ర వాహనాలను, ఒక ఆటో ఆధీనంలోకి తీసుకున్నారు.

పాముకాటుతో మహిళ మృతి.. ఎన్టీఆర్ జిల్లా ఘటన

అమరావతి, ఆగష్టు 30: ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం వెలది కొత్తపాలెం గ్రామంలో పాముకాటుతో మహిళ మృతి చెందింది. వెలది కొత్తపాలెం గ్రామానికి చెందిన కామసాని శివపార్వతి (50) పొలంలో చెత్త వేరేందుకు వెళ్ళగా రక్తపింజరు పాము కాటు వేసింది. విశయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వైద్యం కోసం నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

ఐఐటి జేఈఈ కోచింగ్ పరిశ్రమతో అసలైన మేధో వికాసం జరుగుతోందా?!

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

అత్యుత్తమ అంతర్జాతీయ స్థాయి విద్యా బోధనకు చిరునామాగా మన ఐఐటీలు (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) అనాదిగా నిలుస్తున్నాయి. 1951 లో ప్రారంభంపైన తొలి ఐఐటీగా ఖరగ్‌పూర్ చరిత్రలో నిలుస్తున్నది. 1958లో ఐఐటీ బాంబే, 1959లో ఐఐటీ మద్రాస్, ఐఐటీ కాన్పూర్, 1961లో ఐఐటీ ఢిల్లీ ప్రారంభమైనాయి. 1961లో భారత ప్రభుత్వం చేసిన ఐఐటీ ఆక్ట్, 1961 ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన సాంకేతిక విద్యా సంస్థలను కేంద్ర విద్యా శాఖలో భాగంగా చేర్చారు. నేడు దేశవ్యాప్తంగా విస్తరించిన 23 ఐఐటీలు దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు కూడా మేధో వితరణను చేస్తున్నాయి.

ఐఐటీ జాబితాలో చివరగా 2016లో ఐఐటీ బిలాయ్, ధార్వాడ్, జమ్ము, గోవాలు నెలకొల్పబడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో 2008లో హైదరాబాదులో, తిరుపతిలో 2015లో ఐఐటీలు ప్రారంభించిన విషయం మనకు తెలుసు. ఐఐటీ ఇంజనీరింగ్ పట్టా పొందిన యువతకు ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగాలు, విదేశాల్లో అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలు ఆహ్వానం పలుకుతున్నాయి. అత్యుత్తమ స్థాయి ఇంజనీరింగ్ విద్యకు పర్యాయపదం నిలుస్తున్న ఐఐటీల్లో ప్రవేశాలకు విద్యార్థుల కన్న తల్లిదండ్రులకే ఆరాటం అధికంగా కనిపిస్తున్నది. ఐఐటీలో అడ్మిషన్ల కోసం పాఠశాల స్థాయి నుంచే ఐఐటీ ఫౌండేషన్ కోర్సులు అంటూ ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు గుంజుతూ ప్రచారంతో హోరెత్తిస్తున్నాయి.

భారీ పరిశ్రమలోగా ఐఐటీ కోచింగ్ సెంటర్లు:

నేడు దేశంలోని 23 ఐఐటీ సంస్థల్లో 17,385 ఇంజనీరింగ్ సీట్లు ఉండగా, 2023లో జేఈఈ మెయిన్ పరీక్షకు 9.31 లక్షల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవడం, అందులో 8.22 లక్షల మంది పరీక్షలకు హాజరు కావడం గమనిస్తే పోటీ ఎంత తీవ్రంగా ఉందో తెలుస్తున్నది. ఐఐటీ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్ల నిమిత్తం జేఈఈ (జాయింట్ ఎంట్రెన్స్ ఎక్జామ్) పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఐఐటీల్లో సీట్లు పొందాలనే ఏకైక జీవిత లక్ష్యంతో విద్యార్థులు కోచింగ్ క్లాసుల్లో చేరుతుండగా, తల్లితండ్రులు ఎంత ఫీజులు చెల్లించడానికైన సంసిద్ధంగా ఉంటున్నారు. నేడు లక్షల ఫీజులు గుంజుతూ కోచింగ్ క్లాసుల వ్యవస్థలు భారీ పరిశ్రమలుగా మారాయి. ఐఐటీ జేఈఈ పరీక్షను ఆకళింపు చేసుకొని యువత తీవ్రంగా శ్రమపడుతూ, మల్టిపుల్ చాయిస్ పరీక్ష విధానాల్లో నైపుణ్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నారు. ఇలాంటి మూస పద్ధతి కోచింగ్‌లు, చదువులతో యువతలో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం, మేధో విస్తరణలు జరగడం ప్రశ్నార్థకంగానే మారిందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పాఠ్య పుస్తకాలను పక్కనపెట్టి కోచింగ్ మెటీరియల్ చేతపట్టి:

పాఠ్య పుస్తకాలను మూలకు నెట్టి కోచింగ్ మెటీరియల్, మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలతో కూడిన స్టడీ మెటీరియల్‌ను చేతబట్టి, మూస పద్ధతిలో పరీక్షల తయారీకి యువత మొగ్గుచూపుతున్నారు. పరీక్షలకు సిద్ధం కావడం మాత్రమే విద్య కాదని తెలుసుకోవాలి. విజ్ఞానాన్ని సమస్యల పరిష్కారాలకు అనువర్తించడం, సంక్లిష్ట విశ్లేషణాత్మక సామర్థ్యాన్ని సొంతం చేసుకోవడం, నవ్య ఆవిష్కరణలకు ఊతం ఇవ్వడం, సృజనశీలతను వృద్ధి చేయడం, సామాజిక సంక్లిష్టతలను ఆకళింపు చేసుకోవడం, సాంకేతిక నైపుణ్యాల్లో పరిపూర్ణత సాధించడం, వ్యక్తిత్వ వికాసాలకు పెద్ద పీట వేయడం, లాజికల్ థింకింగ్, ఫ్లెగ్జిబులిటీ, అన్వేషణ లాంటి ముఖ్య అంశాలను కూడా విద్య విధిగా అందించాలి.

'స్టెమ్' వర్ణన ఆధార విద్య:

మన నేటి విద్యా విధానం 'స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్)' వర్ణన ప్రకారం వైజ్ఞానికశాస్త్రం, గణితశాస్త్రం, ఇంజనీరింగ్, టెక్నాలజీల రంగాల్లో నిష్ణాతులుగా మార్చగలగాలి. తీవ్రమైన పోటీ ఎదుర్కొంటూ ఐఐటీలో సీటు సాధించడానికి యువత ఏండ్ల తరబడి అహర్నిషలు కృషి చేయడం, సఫలం కావడం కూడా చూస్తున్నాం. ఐఐటీల్లో చేరిన పిదప ఆ చదువుల బరువుకు, మానసిక ఒత్తిడికి లోనైన యువత ఆత్మహత్యలకు కూడా వెనకాడకపోవడం చూస్తున్నాం. ఇటీవల రాజస్థాన్ కోటా కోచింగ్ సెంటర్లలో చేరి ప్రిపేర్ అవుతున్న 20 మందికి పైగా యువత ఆత్మహత్యలు చేసుకోవడం చూసాం. కోచింగ్ సెంటర్లు, హాస్టల్లలో 20 కిలోల బరువు మాత్రమే భరించగల సీలింగ్ ఫ్యాన్లను ఉపయోగించాలని సలహా ఇచ్చే దుస్థితికి ప్రభుత్వ అధికారులు రావడం విచారకరం. 15 – 18 ఏండ్ల యువతను తమ సామర్థ్యాలకు మించి అధిక ఒత్తిడికి గురి చేయడం క్షేమం కాదని సమాజం, ముఖ్యంగా పేరెంట్స్ గుర్తించాలి. ఇలాంటి మూస పద్ధతి పరీక్షలకు తయారవుతున్న యువతలో ఉత్సుకత, ఊహ, సృజన, రిస్క్ తీసుకునే సామర్థ్యం లాంటివి యువతలో అభివృద్ధి చెందవని, దీనితో వీరు 'ఫాలోయర్స్'గా మాత్రమే తయారు అవుతారని, ప్రతిభగల 'లీడర్స్'గా మారడం కష్టమని విజ్ఞులు వివరిస్తున్నారు.

ఆధునిక అవసరాల పునాదులుగా ఉన్నత పాఠశాల సెలబస్‌ను పెంచడం/సవరణలు చేయడం మంచిదని నూతన విద్యా విధానం–2020 ప్రతిపాదించింది. తమ బిడ్డలు ఐఐటీలో సీట్లు పొందడానికే జన్మించారనే భావనలో పేరెంట్స్ ఉండడం విచారకరం. యువత, తల్లిదండ్రుల బలహీనతలను సొమ్ము చేసుకోవడానికి కోచింగ్ సెంటర్లు కుప్పలు కుప్పలుగా వెలుస్తున్నాయి. చైనాలో కోచింగ్ సెంటర్ సంస్కృతిని రద్దు చేసినట్లుగా ఇండియాలో కూడా చర్యలు తీసుకోవడం మంచిది కానప్పటికీ, కౌమార యువత సంపూర్ణ మానసిక, శారీరక వికాసానికి దోహదపడేలా పరీక్షా విధానాల్లో కొన్ని మార్పులు తేవాలని సూచిస్తున్నారు. ఐఐటీ కోచింగ్ సెంటర్ల ఫీజులు కూడా లక్షల్లో ఉండడంతో ధనిక వర్గాల యువతకే ఐఐటీ విద్య అందుబాటులోకి వస్తున్నది. జీవితం అంటే మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు, సమాధానాలు అనే భావన పోయి, ఆకర్షణీయ జీతం పొందడ

నేటినిజం
సాహితీ కెరటాలు
website:www.netinijam.com
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 31-8-2023

నానీ

ఎన్ని రకాల
అలంకరణలో!
ఫ్చ్.. ఏం లాభం?
ఆత్మసౌందర్యం లేనప్పుడు?

-డా. సి. భవానీదేవి
9866847000

గుంపురాలం

చదివితే అర్థమయ్యేది
పుస్తకం
శోధించినా అర్థంగానిది
మస్తకం.

చేయాల్సిన పనికి
సాకులు
చేస్తున్నవారికి
వంకలు.

నిగ్రహం
నందనవనం
ఆగ్రహం
దావానలం.

సవాలును స్వీకరిస్తేనే
చరిత్ర సృష్టిస్తారు
సంకల్పానికి సానబడితేనే
చంద్రుణ్ణి స్పర్శిస్తారు.

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

పుస్తక సమీక్ష

కాల ప్రవాహంలో దొరలిన కవిత్వ సమయాలు

కవిత్వం రాయడానికి వయస్సు అడ్డంకి కాదు. స్పందించే గుణం వుండాలే కాని, ఏ వయస్సులోనైనా ప్రారంభించవచ్చు. 80 ఏళ్ళ వయస్సులో శ్రీమతి గిడుగు లక్ష్మీదత్ 'ఒక కాలం అనేక సమయాలు' శీర్షికన తన తొలి కవితా సంపుటిని వెలువరించారు. తన రచనలను చక్కగా పొందు పరిచిన మనుమడు శ్రీరామదత్‌కు అంకితమిచ్చారు. ఈ బామ్మగారు. అందరికీ అదే కాలం. కానీ కాలాన్ని కొన్ని సమయాలుగా విభజించుకుని అనుభూతుల్ని ప్రోది చేసుకోవడంలో లక్ష్మీదత్‌ది ఓ ప్రత్యేకత.

"బామ్మ అనేకం
వాళ్ళ అమ్మానాన్నలు బయటకు వెడితే
అమ్మనవుతా
నోరు తెరచి 'ఆ' అంటే
అన్నమై ఆవకాయ ముద్దనవుతా
ఆకలంటే పంటికింద 'కరకరలు' అవుతా
ఆటల్లో ఆటబొమ్మని 'దొంగ'ని నేనవుతా
ఇంకా చెప్పాలంటే.. దొడ్లో బీరపాదుకి
పూసే పూవును నేనవుతా
వీధిలో మల్లె చెట్టు మొగ్గను నేనే అవుతా
ఏమాత్రం ఏకాంతం దొరికినా
తెల్ల కాగితాలను నా నేస్తాలుగా చేసుకుంటా.."

అంటున్న కవయిత్రి అమెరికాలో వుంటున్న సమయంలో రాసిన కవితలు పొత్తంలో పొందుపరిచారు. సింహభాగం కవితలు న్యూజెర్సీలో వున్నప్పుడు రాసినవి. న్యూయార్క్, బూస్టన్, వాషింగ్టన్ నుండి రాసిన కవితలు కూడా వున్నాయి. కొన్ని కవితలు అర్థరాత్రి సమయంలోనో, తెల్లవారు ఝాము నో రాసినవి కాగా, అన్ని కవితలు రాత్రిళ్ళు రాసినవే, నిద్రకు కేటాయించవలసిన సమయాన్ని కవిత్వం ఆవహిస్తోందన్న మాట.

అందరూ అనుభూతిస్తారు. వ్యక్తీకరణ కొందరికే సాధ్యం. లక్ష్మీదత్ ఆ పనే చేస్తున్నారు.

"నా ఏకాంత పరిమళం
నన్ను ఆవర్జమై ఆవరిస్తుంటే
నా ఆలోచనా అలల అలజడులు
సముద్ర ఘోషై నన్ను
నిలవనీయడం లేదు
నన్ను నేను కూర్చుకొని
నన్ను సమకూర్చుకుని
నా ఏబది అక్షరాలతో జత కట్టాల్సిందే!
చినుకు చినుకై ప్రవహించినట్లు
కవితలై, కథలై పొంగాల్సిందే"

కవిత్వం కుదుతోంటే నిద్ర ఎలా వస్తుంది? ఏకాంతం దొరకాలే గాని భావావేశం తన్నుకొచ్చి అక్షరాలై పరచుకుంటుంది. అక్షరాలు పదాలై పదాలు పాదాలుగా విచ్చుకుని కవితా పుష్పం ఆవిష్కరించగానే అదో హాయి. Relief .

చిన్నప్పట్నుంచి సాహిత్య వాతావరణంలో పెరిగిన లక్ష్మీదత్, కాలానుగుణంగా సమాజాన్ని గమనిస్తూ, సాహిత్యాధ్యయనం చేస్తు యిన్నాళ్ళు సుషుప్తావస్థలో వున్న తన రచనా పటిమకు పదును పెడ్తున్నారు. జీవితానుభవానికి, మనఃపరికత్వను జోడించి కవితలను అల్లుతున్నారు. అందుకే ఆమె కవితలన్నీ ఆయా కాలాలతో ముడివడి వుంటయి.

"కాలం
మన చూపుడి వేలికి సంగతులు అందిస్తుంది
సమయాల నూలు పోగులతో జీవితాన్ని అల్లిస్తుంది
ఎంత ముద్దాడదామన్నా
ఎంత కౌగలించుకుందామన్నా
సందిట మురిపించి
తన సమయానుకూలంగా జారిపోయే నెరజాణ.. కాలం
కాలం.. ఓ గురువు, ఓ బోధకుడు,
ఓ చరిత్రకారుడు"

కాలాన్ని బంధించడమంటే.. సముద్రాన్ని పిడికిలితో ఔపోసన పట్టడమే..

"పుస్తకంలోంచే కదా! జీవన రహస్యాలు తెలిసేది" అంటున్న ఈ కవయిత్రి.

"నా చుట్టూ పుస్తకాలే
కనులనిండా కాగితాలతో
కదలాడే పుస్తకాలే!
గుండెలమీద పుస్తకం
కుడి ఎడమ చేతులకి చేరువగా
చంటి పాపలా పుస్తకమే
పొద్దు వాలినా.. పొద్దు పొడిచినా పుస్తకమే" అంటు తన అధ్యయాను రక్తిని వ్యక్తికరిస్తున్నారు.

ఈ మధ్య కాలంలో కవులు మనుషుల్ని, మనిషితనాన్ని అన్వేషిస్తు కవితలు అల్లుతున్నారు.

"నేను నాలోకి వెళ్లిపోవటం
నన్ను నేను చూసుకోవటం
నా మూలాలను వెతుక్కుంటూ
నన్ను నేను మరచిపోవటం" అం టున్న గిడుగు లక్ష్మీదత్ ఆ అన్వేషణను తననుండే ప్రారంభిస్తున్నారు.

చెవికి వేలాడే లోలాకులు ఎలా వున్నాయో గమనించండి..

"అవి చెవికి వేలాడే లోలాకులా
కావవి.
నా గుండెను కదిలించి ఆడించే లోలకాలు
ఇహ లోకాలను మరపించే మరో.. లోకాలు
రా.. రారమ్మని పిలిచే
కాంతి పుంజాలు
రెండు పున్నములై
వెన్నెల వన్నెలు విసురుతున్న నక్షత్ర కాంతులు
నా చెవులకు.. చేరవేసే ప్రేమ సందేశాలు
మరి మరి చూడాలనిపించే
సౌదామనులు.. పూల బాణాల సవ్వడులు
కదిపి. కుదిపే మెస్మరిజాలు
మైమరపించే ఇంద్రజాలాలు
నను అనుక్షణం.. ఓలలాడించీ
సందిట బందీ చేసే లాకర్లు" 'లోలాకులు' వస్తువుగా ఓ మంచి కవిత రాసిన కవయిత్రి బహుఃశా ఈమెనేమో!

ఎందుకు? ఎందుకో! నేను, నీలో, నువ్వేనేమో, నీనీడనై శీర్షికలతో రాసిన కవితల్లో తత్వం, సహజత్వం చిప్పిరిల్లుతుంది. కవిత్వం, కవీ, శాశ్వతా క్షరాలు, నా అక్షరాలు, నా కవిత మొదలైన కవితల్లో కవిత్వం పట్ల కవయిత్రి దృక్పథం గమనించవచ్చు.

"అక్షరమే లేకపోతే నా చేయి రిక్త హస్తమే
అక్షరమే నా సర్వస్వం నా పతాకం
కవితే నా ఊపిరి.. నా సంతకం" అంటున్న లక్ష్మీదత్ మున్ముందు మరిన్ని ఉత్తమ కవిత్వ పొత్తాలు వెలువస్తారని ఆశిద్దాం!

ప్రతులకు: గిడుగు లక్ష్మీదత్, 1-10-183/40/46/15, పి & టి కాలనీ, గాంధీనగర్
హైదరాబాద్-500 080
సెల్: 9573993379

- రమణ వెలమకన్ని
సెల్: 9866015040

అంత్య ప్రాసల ఆరుద్ర

ఆరుద్ర అనబడే అభ్యుదయ కవి
బహుముఖ ప్రజ్ఞాశాలి
భాగవతుల సదాశివ శంకరశాస్త్రి.

'నీవు ఎక్కవలసిన రైలు జీవితకాలం లేటు'
అనే వాక్యం ఆయన స్ఫురణకు యాప్ట్.
సాహితీలోకానికి
'సమగ్ర ఆంధ్ర సాహిత్యం' అందించిన
సాహితీ పరిశోధకుడు.

'ఇక తను రాయకపోయినా ఫర్వాలేద'నే
ఇంచుక శ్రీశ్రీకి భరోసా కల్గించిన
ఆరుద్ర 'త్వమేవాహం'.
సాహిత్య విలువల సమ్మిళిత
సినీగీతాల ఇంద్రజాలికుడు.
'చిన్ని పాదములందు
చివరి ప్రాసలందు
చేయు వీనుల విందు
ఓ కూనలమ్మా' అంటూ
పదాల గారడీని ప్రారంభించిన
అంత్యప్రాసలకు ఆద్యుడు ఆరుద్ర.

'అందాల రాముడు, ఇందీవర శ్యాముడు
అందువలన దేముడు' అని
ఎందువలన దేముడో ఎంచక్కా చెప్పాడు !

'మోహన రూపా గోపాలా
ఉహాతీతము నీలీలా',
'కరుణాలావాలా ఇది నీదూలీలా
అంతయును వింత పొగడగ
నేనంత' భక్తి గీతాలలో

'వేదంలా ఘోషించే గోదావరి,
అమరధామంలా శోభిల్లే రాజమహేంద్రి' అంటూ
ఆ గోదావరి అందచందాలను,
రాజమండ్రి చిత్రాన్ని రక్తికట్టించిన గీతం.
'కొండగాలి తిరిగింది, గుండె ఊసులాడింది'
పాటను వినుకుంటూ
'ఎంసక్కా రాశాడే ఎవడోగానీ లచిమి'
అనుకుంటూ
తీరంలో జాలరి జారుడుకున్నాడు నిద్రలోకి,
ఆ పొగడ్తే అదివిన్న ఆరుద్రకు
నిజమైన సన్మానమట,
ఆహ్వానింపబడ్డ స్థానిక సన్మానానికన్న !!

'సోగ కనులారా చూసింది సొంపారగా,
మూగ కోరికలు జనియించె ఇంపారగ....,

'వయ్యారివి నీవే అంటూ,
వియ్యమాడ వస్తాడు' లాంటి
రసరమ్య వాక్యాల నందించిన,
'పేరుకి ప్రజలది రాజ్యం,
పెత్తందార్లకే భోజ్యం,
'ఉన్నది మనకొక ఓటు
బ్రతుకు తెరువుకే లోటు' అంటూ
లోపాల వ్యవస్థను తూర్పార బట్టిన
అభ్యుదయ కవి, అంత్యప్రాసల గీతరచయిత.
ఆరుద్ర ప్రస్తుతి అర్ధంలో
సూర్యుని చూపే ప్రయత్నమే అయినా
జయంతి సందర్భాన,
లయబద్ధ పదాల స్ఫురణం,
మదిలో మెదిలే మనోహర
గీతాల మననం.

-వేదం సూర్యప్రకాశం
సెల్: 9866142006

ప్రేమతత్వంతో రాసేదే గొప్ప కవిత్వం

'నానీల తీరాన' పుస్తకావిష్కరణంలో భగవాన్, మద్దాళిరఘురాం, వెన్నెల సత్యం, బైస దేవదాసు, డా॥ఎస్. రఘు, ఆవిష్కర్త డా॥ఎన్. గోపి, లహరి, కుడికాల వంశీ, వెంకటేశం, మమత.

కర్కశత్వంతో కవిత్వం రాయలేమని, ప్రేమతత్వం వుంటేనే గొప్ప కవిత్వం రాయగలమని 'నానీల' ప్రక్రియ సృష్టికర్త డా॥ ఎన్.గోపి అన్నారు.

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ కవయిత్రి ఎన్. లహరి రచించిన 'నానీల తీరాన' పుస్తకావిష్కరణ సభ డా.ఎస్. రఘు అధ్యక్షతన ఆదివారం రవీంద్రభారతిలో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి డాక్టర్ ఎన్. గోపి నానీల తీరాన సంపుటి ఆవిష్కరించారు. అనంతరం కవయిత్రి లహరి తల్లిదండ్రులు వెంకటేశం, మమతలకు అంకిత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. గోపి మాట్లాడుతూ తెలుగు కవిత్వంలో నానీలది ప్రత్యేక స్థానమన్నారు. ఒక ప్రక్రియ పాతికేళ్ళుగా నిలబడి వెలుగులీనుతుండడం హర్షనీయమన్నారు. నానీ పరిణామం లో చిన్నదే కావచ్చు కానీ రాయడం అంత సులభం కాదన్నారు. ఇరవై ఇరవై అయిదు అక్షరాల్లో భూగోళమంత భావాన్ని పొదగాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రయత్నంలో లహరి విజయవంతంగా తన ప్రతిభను ప్రదర్శించిందన్నారు. వచన కవిత్వం ద్వారా ఆరంగేట్రం చేసిన లహరి నానీల తీరానికి చేరిందన్నారు.

లహరి తల్లిదండ్రులు వెంకటేశం-మమతలకు పుస్తకాన్ని అంకితం ఇస్తున్న దృశ్యం.

సభాధ్యక్షులు ఎన్.రఘు మాట్లాడుతూ ఈ సంపుటిలో అన్ని అంశాలను స్పృశించిన తీరు బాగుందన్నారు. వ్యంగ్యం, చమత్కారం, భావుకత, రాజకీయాలు ఇలా భిన్న రకాల పదునైన నానీలను సంధించిన లహరిని అభినందిస్తున్నానన్నారు.

గౌరవ అతిథి, నేటి నిజం పత్రికా సంపాదకులు బైస దేవదాస్ మాట్లాడుతూ రైతుల గురించి రాసిన నానీలు హృద్యంగా ఉన్నాయన్నారు. లహరి సాహిత్య ప్రయాణం పరిపక్వతతో సాగుతుందన్నారు. నానీలు రాసిన ఎందరో కవులు నేడు మంచి సాహిత్యం సృష్టిస్తున్నారని అన్నారు.

ఆత్మీయ అతిథి వెన్నెల సత్యం మాట్లాడుతూ లహరి అధ్యయన శీలత నానీల తీరాన సంపుటిలో అడుగడుగునా కనిపిస్తుందన్నారు.

పుస్తక సమీక్ష చేస్తూ సాఫ్ట్‌వేర్ నానీల రచయిత కుడికాల వంశీ ఉత్తమ పదాలు, ఉత్తమ క్రమంలో ఉత్తమ ప్రక్రియలో రాస్తే అవి నానీలవుతాయన్నారు.వైవిధ్యభరితమైన వస్తువులతో నానీలు రాసిన తీరు అద్వితీయమన్నారు. ప్రతీనానీ కోట్ చేయతగినదని అన్నారు. చైనా మాంజాను సైతం నానీ స్టాంజాలో ఒదిగించిన శైలి ఆకట్టుకుందన్నారు.

కవయిత్రి లహరి తన స్పందన తెలియచేస్తూ వేదికపై గోపి గారి పక్కన కూర్చోబెట్టిన నానీలకు తాను ఋణపడి ఉంటానన్నారు. నా కవితా ప్రయాణంలో వెన్నంటి నిలిచిన శ్రీవారు భగవాన్ , మాఇద్దరు నానీలు, తల్లిదండ్రులను , బంధు మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు.

ఈ కార్యక్రమం కిన్నెర అర్ట్స్ కార్యదర్శి మద్దాలి రఘురాం గారి నిర్వహణలో అద్యంతం శోభాయమానంగా జరిగింది.

నీవు సల్లగుండాలె

(వచన కథా కావ్యం-31)

ఇల్లలుకగానే పండుగ కాలేదు కానీ,
పండుగ కావాలంటే
ముందు ఇల్లు అలకవలసిందే కదా!
ఒక విజయం అనేక ఆనందాలను మోసుకొచ్చినట్లే
కొన్ని విజయాలు
సమస్యల సంభారాలను మోసుకొస్తాయి!
కంటిలో నలుసులా
పంటికింద రాయిలా
గుండెలో ముల్లులా
ఆమె విజయం ప్రతిపక్షాలకు
శరాఘాతం అయింది
పైకెక్కకుండా కాళ్లు పట్టి
కిందికి లాగే ప్రయత్నాలూ ఊపందుకున్నాయి
మంచి చేయడానికి
శ్రమ, సహనం కావాలి!
అధికారమే అది సాధించనప్పుడు
ప్రతిపక్షం వేధించక వదులుతుందా?
అసలే కొత్త; అందులోనూ ఆడది...
ఈ రెండు పదునైన ఆయుధాలతో
సరయు మీద దాడి మొదలైంది
ఆమె వీటన్నిటినీ ముందుగానే ఊహించింది
చతుర్భుజ కాళిలా విజృంభించింది
చదువు సహనం అంకితభావం పరోపకారం
ఆయుధాలుగా
చిరునవ్వు ఆత్మస్థైర్యంతో
అడ్డంకులను అణచివేసింది
మంచి మనుషులు
మనసున్న మనుషులు తోడు నిలవడంతో
కార్యం సుగమయింది
కార్యాలయ సిబ్బందికి
ఆత్మగౌరవం తగ్గకుండా వ్యవహరించడంతో
గమనం సులువైంది
క్రమంగా...
సరయు పేరు
జిల్లాలో వినిపించడం మొదలైంది
పార్టీలకు అతీతమైన వ్యక్తిత్వానికి
పార్టీల ప్రలోభాలు తప్పలేదు
అయినా
రాజకీయ రణరంగంలో ఒంటరి పోరు
అభిమన్యుని విక్రమమవుతుందని
ఆమె అర్థం చేసుకున్నది
స్థానం లభించిన చోట
విజ్ఞత ప్రదర్శించడానికి గుర్తించింది
అందరితో అవసరమైనంత దూరం
నిర్వహించడం నేర్చుకున్నది
ఒక మంచి మనిషి వల్ల
పదిమందికి మేలు కలుగుతుంది
మంచి నాయకుని వల్ల
సమాజం వర్ధిల్లుతుంది
ఈ నిజం తెలిసిన విజ్ఞులు
'సరయు సల్లంగుండాలె' అంటూ
దీవెనలందించినారు

-దోరవేటి
సెల్:9866251679

సునందామృతం

క్షీర దగ్ద జిహ్వ న్యాయము

క్షీరము అంటే పాలు.

దగ్ధం అంటే వేడి లేదా కాలడం. జిహ్వ అంటే నాలుక.

వేడి వేడి పాలు త్రాగడం వల్ల నోరు కాలిన వ్యక్తి మంచి నీళ్ళను కూడా ఊదుకొని తాగడాన్ని క్షీర దగ్ద జిహ్వ న్యాయము అంటారు.

దీనికి ఓ చక్కని ఉదాహరణ తెనాలి రామలింగడు పిల్లి కథ.

శ్రీ కృష్ణ దేవరాయలు తన ఆస్థానంలో ఉన్న కవులు పండితులు, మంత్రులను ఆదేశించాడు. రాజ్యంలో ఎలుకల బెడద ఎక్కువగా ఉంది. కాబట్టి ఒక్కొక్కరు ఒక్కో పిల్లి పెంచాలని.

మరి పిల్లికి పాలన్నా, పెరుగన్నా ఇష్టం. అవి కావాలంటే ఇంట్లో ఆవో గేదో ఉండాలి. అలా పిల్లితో పాటు అవసరమైన వారికి పాలిచ్చే ఆవునో గేదెనో కూడా ఇస్తూ మూడు నెలల తర్వాత తాము పెంచే పిల్లిని తీసుకుని వచ్చి చూపాలని కోరారు.

అసలే రాజాజ్ఞ కదా మూడు నెలల తర్వాత తాము పెంచే పిల్లిని తీసుకుని వచ్చారు. ఒక్కో పిల్లి పుష్టిగా, బలంగా చిన్నపాటి పులిపిల్లలా ఉంది. రామలింగడి పిల్లి మాత్రం మామూలుగా బయట తిరిగే పిల్లిలా ఉంది.

రాజు గారు కారణం అడిగితే "తాను పెంచే పిల్లి పాలు, పెరుగు ఏదీ తాగడం లేదు కేవలం అది వేటాడి తినే ఎలుకలే ఆహారం "అంటాడు.

పిల్లి పాలు తాగడం లేదా , ఇదేదో వింతగా ఉందని రామలింగని నిలదీస్తూ వెంటనే దాని ముందు పాలగిన్నె, పెరుగు గిన్నె తెప్పించి పెట్టిస్తాడు. నిజంగానే వాటిని చూడగానే పిల్లి పారిపోయింది.

కారణం మనందరికీ తెలిసిందే. రామలింగడు ఆ పిల్లికి వేడి వేడి పాలు పెట్టడంతో అది తాగాలని వచ్చి మూతి కాలడంతో భయపడింది. పెరుగు కూడా పాలలా తెల్లగా ఉంటుంది కాబట్టి దాన్ని చూసి కూడా వేడిగా ఉంటుందేమో అనుకుని తాగలేదు.

ఇది హాస్యంగానో రాజుగారిని మార్చడానికో రామలింగడు చేసిన ప్రయత్నంగా చెప్పుకోవచ్చు. కానీ అలాంటి అనుభవాలు మనకు కూడా చాలా సార్లు కలుగుతూ ఉంటాయి.

మనం తినే,తాగే, నడిచే,తిరిగే, పనులు చేసే సందర్భాల్లో ఇలాంటివి జరుగుతూ ఉంటాయి.

గత అనుభవాలను గుర్తు చేస్తూ మనసు వాటిని చేయనీయకుండా అసంకల్పితంగా అడ్డు పడుతుంది.

ఈ విధంగా జరిగే సంఘటనలకు ఈ క్షీర దగ్ద జిహ్వ న్యాయమును సరైన ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

-పురిమళ్ల సునంద
9441815722

ఆరుద్ర

భాగవతుల సదాశివ శంకరశాస్త్రి ఆరుద్ర

అంత్యప్రాసలు అతని ముద్ర
కూనలమ్మ పదాల కావ్య జల్లు
ఇంటింటా కురిపించుట అతనికే చెల్లు.

"లంచం అనెడి ఉప్పు
క్లర్కు తింటే తప్పు"
"ఎవరు తిన్నా ఉప్పు
ఎప్పటికైనా ముప్పు!"
నిష్ఠూరనిజాలను విప్పు
ఆరుద్ర రగిలే భావాల నిప్పు!.

సాహిత్య సముద్రంలో
అతడెరుగని లోతుల్లేవు
ఆరుద్ర ఉరుముల మెరుపుల
అక్షర వర్షం అందరికీ హర్షమే !

సాహితీ జగతిలో ఆరుద్ర రచనలు
నవరసాల సరికొత్త రుచులు!
అభ్యుదయం అతని వాదం
వ్యధలను తీర్చే ప్రయోజన వాదం.

అతడు వ్యాసపీఠం రాసిన వ్యాసుడే
సమగ్రాంధ్రసాహిత్య చరిత్ర పరిశోధకుడు
ఆరుద్ర 'సినీ వాలి' ఆశావాది కి
స్ఫూర్తి కిరణం

-పి.బక్కారెడ్డి
9705315250
(ఆగస్టు 31, ఆరుద్ర జయంతి)

భాషోద్ధారకుడు గిడుగు

గ్రాంథిక భాషను ప్రజలకు
చేరువ చేయటానికి
నడుం కట్టాడు గిడుగు
వ్యావహారిక భాషోద్యమానికి
శ్రీకారం చుట్టిన పిడుగు
మాతృభాషలో విద్యా వ్యాప్తి వలన
జ్ఞానం అభివృద్ధి చెందునన్న గురుడు
తెలుగు భాష పట్టాభిషేకానికి
జనం మాట్లాడే భాషకు
పట్టాడు గొడుగు
సవర భాషాభివృద్ధికి చేశాడు వడుగు
వ్యావహారిక భాషాద్వేషులతో
ఆడాడు చెడుగుడు
తెలుగు భాషా వికాసానికి
ప్రథమ శాస్త్రవేత్త గిడుగు
భాషా సంస్కరణలను గావించి
ఈ యుగాన అయ్యాడు ఘనుడు
అందుకే అందరూవెయ్యాలి
ఆయన అడుగులో అడుగు
తెలుగు భాష మనినంత కాలం
భాషాభిమానుల గుండెలలో
నిలిచివుండే భాషోద్ధారకుడు
భావితరాల బుడుగులకు
మాతృభాషా వికాసాన్ని కలిగించటమే
భాషాభిమానులు గిడుగువారికి
అందించే ఘనమైన నివాళి
అదే అందరికి వెలుగుబాట.

-డా.మైలవరపు
లలితకుమారి
9959510422

నీలోకి నీవు నడుస్తున్నావా ?

సూర్యుడు నదీ ప్రవాహాల్లో తడుస్తున్నాడు
సూర్యునికీ, నదికీ చాలా దూరం ఉందే!
ఎలా తడుస్తాడు అనేది
శాస్త్రీయమైన ప్రశ్న?
కానీ భావనా చైతన్యం ఏమి చెబుతుంది?
అంతః సంబంధాలన్నీ
అంతర్లయలో కలుస్తాయని చెప్తుంది
అతడేంటీ?
ఆమె సౌందర్యాన్ని అలా చూస్తూ
విస్తు పోయాడు?!
విశాలమైన పచ్చికబయళ్లలో
తెల్లని పక్షుల గుంపులో
మెరిసే కళ్ళు మనల్ని
వెలిగిస్తున్నాయి
ఒక ధ్వని - ఒక స్వరం
ఒక ఊనికిలో అనంత మైళ్ళ ప్రయాణం
చేయగలదు కదా !
మనలోని అనేక శక్తుల్ని
మేల్కొలపగలదు కదా!
నిజమే! మనం నిర్లక్ష్యం చేసిన
అనేక స్మృతులు
అవి శాసనాలుగా రూపొందుతున్నాయి
నీవు దేన్ని ముగిస్తున్నావో
నిజానికి అది ప్రారంభమని
నీకు తెలియదు
ఏది ప్రారంభమవుతుందో
నీవు దాన్ని గుర్తించలేకపోతున్నావు
నీ మనోవికసనంలో
అనేక నిధులున్నా వాటిని నీవు
బొగ్గు గనులు గానే భావిస్తున్నావు
ఇప్పుడు అంతర్గతంగా
మండుతున్నాయి
అంతరంగ జ్వలనం నిన్ను
పుటం పెడుతుంది
నీలోని సువర్ణ కాంతులను
బయటకు తీస్తుంది
జీవితం వెన్నెల - చీకటి
ఘర్షణలో ఉంది
ఎందరో అంతర్ముఖులయ్యాక
వారు తమలోకి నడుస్తున్నారు
నిన్ను నీవు తెలుసుకోకుండా
సమాజాన్ని ఎలా తెలుసుకోగలవు?
సమాజము
అస్తిత్వాల సమాహారమే కదా!
ప్రతి అస్తిత్వంలోనూ సామూహికత
దాగివుంది
నీ చూపులో విశ్వజనీనత ఉంటే
నదీమ తల్లి ఎన్ని పురుడులు పోస్తుందో
నీకు తెలుస్తుంది
ఆ చిరుత పులి ఆ బిడ్డను
భక్షిస్తుంది
ఆ స్వామి చూస్తూనే ఉన్నాడు
కరుణ లేని సమాజం
ఆ దేవుణ్ణి పూల పల్లకిలో మోస్తుంది!
మనిషి దేనికి అధీనుడౌతున్నాడు?
రాయికా? రప్పకా?
వివేచనకా?
వివేచన నశించాక మనిషి
రాయిలో సంలీనమవుతాడు కదా!
అందుకే కవి అప్రమత్తంగా ఉండాలి
కవి నుతులకు, స్తుతులకు,
ఆత్మ స్తుతులకు లొ య ంగకూడదు
ఒక చిరుత పులి వేటాడుతున్నప్పుడు
ఆ చిరు బాలిక అరుపులు వినగలగాలి
నిజమే! మనిషిలో
మనిషి మృగ్యమైతే
మానవ సమాజానికి అర్థమేముంది?
మనిషినీ, సంఘాన్నీ బ్రతికిద్దాం
అప్పుడే అంతః సంబంధాల
ఆత్మీయ బంధాల వికసనం
బుద్ధి కుశలతకు,
హృదయ స్పందనలకు ఉన్న
అంతః సంబంధమే
సమాజాన్ని నడిపిస్తుంది
వివేచనా, సృజనల
సజీవ సమ్మేళనమే
విశ్వానికి ఊపిరి
ఆ సృజనంలో భాగమవుదాం
ఆ వివేచనతో నడుద్దాం
తమలోకితాము నడవలేని వారు
ప్రపంచ గమనాన్ని నిర్దేశించలేరు.

-డాక్టర్ కత్తి పద్మారావు
9849741695.

ఘనంగా జరిగిన బి.ఎస్. రాములు 75వ జన్మదిన వజ్రోత్సవం

బి.ఎస్. రాములు సామాజిక తత్వవేత్తగా, సుప్రసిద్ధ రచయితగా, బీసీ కమిషన్ తొలి చైర్మన్‌గా, విశాలసాహిత్య అకాడమి, సామాజిక తాత్విక విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులుగా, దళిత (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ) రచయితల కళాకారుల మేధావుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులుగా, తెలంగాణ తల్లి రూపకర్తగా, సమకాలీన రాజకీయ విశ్లేషకులుగా అందరికి తెలుసు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తనదైన విశిష్ట పాత్రను నిర్వహించారు.

23 ఆగష్టు 1949న జగిత్యాలలో జన్మించిన బి.ఎస్. రాములు తొలి కథ 1968 జనవరి

బాలమిత్ర నంచికలో జగిత్యాల కథగా ప్రచురించబడింది. అప్పటినుండి నిరంతరం విభిన్న విషయాలపై విస్తారంగా రాస్తూ వస్తున్నారు. 23 ఆగష్టు 2023 నుండి 75వ వసంతంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా 75వ జన్మదిన ఉత్సవాలను విశాలసాహిత్య అకాడమి కార్యాల

యంలో కన్నులపండుగగా నిర్వహించారు.

దశాబ్దాల మిత్రుడు గద్దర్ ఆకస్మిక మరణం కలచివేసి 75వ జన్మదిన ఉత్సవాన్ని వాయిదా వేయాలని అనుకున్న బి.ఎస్. రాములుగారితో, ఇంతకాలం చేస్తూ వస్తున్నదాన్ని వదిలేయవద్దని, 75వ జన్మదినం అనేది ఒక వజ్రోత్సవం. అమృతోత్సవంగా జరపాలని, కనీసం ప్రారంభ ఉత్సవంగా జరిపి తర్వాత పెద్ద ఎత్తున జరుపుకోవచ్చు అని మిత్రులు, సాహితీవేత్తలు సూచించారు. దాంతో రెండు రోజులు ముందు మాత్రమే ఆహ్వాన సంఘం ఏర్పడింది. అలా డా॥ వింజమూరి సూర్యప్రకాష్, ప్రొ. తాటికొండ వెంకటరాజం, విద్యావేత్త డా॥ బి.ఆర్. అంకం, అంబర్‌పేట సేవాసమితి నిర్వాహకులు రచ్చ శ్రీనివాస్ తదితరులతో ఆహ్వాన కమిటీ ఏర్పడి కార్యక్రమాలను రూపొందించారు.

75వ జన్మదిన ప్రారంభోత్సవ ఆహ్వాన కమిటీ చైర్మన్ డా॥ వింజమూరి సూర్యప్రకాష్ ప్రారంభ ఉపనన్యాసంలో నేను ఈ ఆహ్వాన కమిటీకి చైర్మన్ కావడం గర్వకారణమని, బి.ఎస్.రాములు గారిని చాలామంది చాలా తక్కువగా అర్థం చేసుకున్నారు. గొప్ప తాత్వికులు, గొప్ప రచయిత, గొప్ప పాఠకుడు అయిన బి.ఎస్. రాములుగారు మహత్తరమైన అనుభవాలను కలిగి ఉన్నారు. జీవితంలో ఈ అనుభవాలు వారిని మహోన్నతంగా తీర్చిదిద్దాయి. వారితో కలిసి ఉన్నప్పుడు ఎంత సేపు ఉంటే అన్ని కొత్త విషయాలు నేర్చుకుంటాము. 75వ జన్మదిన ప్రారంభోత్సవాల ప్రాధాన్యతను వివరించారు. సంవత్సరం పాటు నిర్వహించే జన్మదిన ఉత్సవాల్లో ఇది ప్రారంభోత్స వం మాత్రమేనని పేర్కొన్నారు.

ఈ ప్రారంభ ఉత్సవానికి డా॥ వడ్డేపల్లి కృష్ణ, నాళేశ్వరం శంకరం, నేటినిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాస్, డా॥ కాలువ మల్లయ్య, ఆడెపు లక్ష్మీపతి, కథలాపూర్ కరెంట్ గంగారెడ్డి, దొంత ఆనందం, సుప్రసిద్ధ గేయ కవి తెలంగాణ సంస్కృతి సారథి, కళాకారులు జనగామ శంకర్, తుమ్మూరి రామ్మోహన్‌రావు, రిటైర్డ్ సుప్రసిద్ధ ఇంజనీర్ కిషన్‌రావు, రిటైర్డ్ ప్రిన్సిపల్, విద్యావేత్త వడ్లకొండ జగదీశ్వర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎం. అనంతయ్య, నిమ్స్ కాలేజి ప్రిన్సిపాల్, కొక్కుల భాస్కర్, శిరం శ్రీనివాస్, రుద్ర శంకర్, బెనారస్ యూనివర్శిటీలో బి.ఎస్. రాములు సాహిత్యంపై పిహెచ్‌డి చేస్తున్న సంతు, ఎంబిసి కులాల రాష్ట్ర అధ్యక్షులు నిమ్మల వీరన్న, చెన్నమనేని శ్రీనివాస్, జాజుల గౌరి, ఉసికెల శంకరయ్య, హేమలత, పొన్నారు నుండి విజయరావు, కరీంనగర్, వరంగల్, జగిత్యాల తదితర ప్రాంతాల నుండి అభిమానులు ఈ సభలో పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణలు:

బి ఎస్ రాములు స్వీయ చరిత్ర **"జీవన గమనం"** ను ఆవిష్కరిస్తూ పద్మ పీఠం ఎడిటర్ కొక్కుల భాస్కర్ మాట్లాడుతూ బి ఎస్ రాములు సమాజ చైతన్యం కోసం జీవితాన్ని దార పోశారని అన్నారు. ఈ స్వీయ చరిత్రలో బాల్యం నుండే ఆ క్రమం ఎలా మొదలైందో గమనించవచ్చు అన్నారు. మనిషి పుట్టుకలోప్రదానంగా వ్యక్తి విధానం కంటే సమాజ నినాదమే ముఖ్యమని అయినా ప్రస్తుత సమాజంలో తనకోసం ఆలోచించేవారే పెరుగుతున్నారు కాగా మానవతా విలువలు, సమాజప్రయోజనం కోసం ఆలోచించే తాత్విక చింతనతో సమాజాన్నివేల్కొలపాలన్న ప్రయత్నంలో బి ఎస్ రాములు గారు తన రచనలు కథలు కవితలతోసుమారు 110 పుస్తకాలు ప్రచురించారని అభినందించారు.

"బి ఎస్ రాములు కథలు తెలంగాణ జన జీవన చిత్రణ" అనే అంశం పై పిహెచ్డీ చేసిన అన్నందాస్ జ్యోతి గారి సిద్ధాంత గ్రంథంను సుప్రసిద్ధ గీతరచయిత, పరిశోదకులైన డా॥ వడ్డేపలికృష్ణ ఆవిష్కరించారు.

ఆడెపు లక్ష్మిపతి మాట్లాడుతూ.. సాహితీ లోకానికి, తెలుగు సమాజానికి పరిచయం అక్కరలేని ప్రముఖ వ్యక్తి బి.ఎస్. రాములు . అని పేర్కొన్నారు. సాహిత్యం, చరిత్ర, సంస్కృతి,తత్వశాస్త్రం, వ్యక్తిత్వ వికాసం, లౌకిక వాదం, రాజ్యాంగ విలువలు, బీసీ సాధికారత, ఎన్నికల వ్యూహాలు బుద్ధిజం,ఆంబెద్కరిజం, మార్క్సిజం....ఇలా ఎన్నో విషయాలపై శతాధిక గ్రంథాలు రాశారీయన. ఇన్ని వైవిధ్య భరితమైన టాపిక్ లు స్పృశించిన రచయిత మరో భాషలో ఎవరూ లేరనే చెప్పవచ్చు. ఆయన కలం నుంచి జాలువారిన శతాధిక గ్రంథాల లాగే ఆయన శతాధిక వసంతాలు ఆయురారోగ్యాలు తో జీవించాలని కోరుకుంటూ అభినందించారు.

సమావేశం ముగింపులో బి.ఎస్. రాములు స్పందిస్తూ, అనేకమంది సాహితీవేత్తలు, రాజకీయ నాయకులు తమ సందేశంలో నా జీవితమే సందేశం అని అంటారని నేను కూడా అదే అంటున్నాను అని అన్నారు. నా జీవితం, సాహిత్యం, ఉద్యమాలు వేర్వేరు కావని కుటుంబ సభ్యుల సహకారం, బంధుమిత్రుల సహకారంతోనే 105 పుస్తకాలు విభిన్న అంశాలపై వెలువరించడం సాధ్యపడిందని, అందరికి ధన్యవాదాలు తెలిపారు. కథా శిక్షణా తరగతులు 'కథలబడి' గ్రంథాలతో వందలాది కథకులు స్ఫూర్తి పొంది ఎదగడం సంతోషంగా ఉందన్నారు. గద్దర్ ఆకస్మిక మరణం

అన్నందాస్ జ్యోతిగారి **'బి.ఎస్. రాములు కథలు తెలంగాణ జనజీవన చిత్రణ'** అనే తెలంగాణ యూనవర్శిటీ నుండి పిహెచ్‌డి పట్టా పొందిన సిద్ధాంత గ్రంథాన్ని

ఆధునిక కథలు **'కొత్త కోరికలు'** కథా సంపుటిని తనను కలచివేసిందని, వారి సంస్మరణ సభలు జరుగుతున్న సందర్భంగా జన్మదిన సభ వాయిదా వేద్దాం అని అనుకున్నామని, కానీ సాహితీవేత్తలు, మిత్రులు కనీసం ప్రారంభోత్సవమైనా తప్పనిసరి అదే తేదీన జరపాలని కోరారని, దాంతో

'భారతీయ చరిత్ర శూద్ర దృక్పథం' గ్రంథాన్ని

'జీవనగమనం' బి.ఎస్. రాములుగారి స్వీయ చరిత్రను

'దరకమే ఐక్యవేదిక సృష్టించిన దళిత బహుజన సాహిత్య యుగం' గ్రంథాన్ని

'భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు' పుస్తకాన్ని పలువురు అతిథులు ఆవిష్కరించారు.

అతితక్కువ వ్యవధిలో ఆహ్వాన సంఘం పూనుకొని ఈ ఏర్పాటు చేసిందని, వారికి ధన్యవాదాలు తెలిపారు. వందలాదిమంది ఫేస్‌బుక్ ద్వారా, వాట్సప్ ద్వారా, ఫోన్ల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు అందజేసిన వారందరికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు.

డోగ్రీ భాషా వాగ్గేయకారిణి పద్మా సచ్ దేవ్

మంచి సాహిత్య కుటుంబం. ఆమె తండ్రి జయ దేవ బాబు సాంస్కృత పండితుడు ప్రొఫెసర్. దేశ విభజన లో జరిగిన అల్లర్లలో ఆయన హత్యకు గురయ్యాడు. కేవలం ఏడెనిమిదేళ్ళ వయసులో తండ్రిని కోల్పోయిన పద్మా సచ్ దేవ్ తన తల్లి నీడన ఎదిగారు. ఆమె తన మొట్టమొదటి కవితను తన 16యేళ్ళ వయసులో చదివారు. శ్రోతలో వున్న అప్పటి ముఖ్య మంత్రి ఆమె కవితని విని ఎం తగానో ప్రశంసించారు. అంతే కాదు స్థానిక పత్రిక సంపాదకుడయిన వేద్ పాల్ సింగ్ ఆ కవితను మర్నాడే ప్రచురించాడు. అట్లా ఆమె సాహిత్య సృజనాత్మక జీవితం మొదల యింది. ఆ పరిచయంతో వారిద్దరూ పెళ్లి చేసుకున్నారు. అప్పుడు వారిద్దరి వయసులు ఆమె 16 అతను 27. ఆ పెళ్లిని డోగ్రీ సనాతనతలు వ్యతిరేకించారు. కానీ కొన్ని రోజులకే ఆమె ఆహారనాళంలో క్షయ వ్యాధి సోకి మూడేళ్లపాటు

సానిటోరియంలో చికిత్స పొందారు. వైవాహిక జీవితం విఫలం చెంది వారిద్దరూ విడాకులు తీసుకున్నారు. అది కూడా డోగ్రీ పెద్దలకు రుచించలేదు.

మంచి స్వరం వున్న పద్మ సచ్ దేవ్ 1961 లో జమ్మూ ఆల్ ఇండియా రేడియోలో అనౌన్సర్ గా చేరారు. అక్కడ ఇంచార్జ్ గా వున్న సురీందర్ పాల్ బాగా ప్రోత్సహించారు. తర్వాత ఆయన పెళ్లి ప్రస్తావన తెచ్చిన తర్వాత మూడేళ్లకు ఆమె అంగీకరించి ఇద్దరూ పెళ్లాడారు వారికి ఒక కుమార్తె మీటా సచ్ దేవ్. ఆమె రాసిన కథల్లో వర్తమాన సమాజంలో స్త్రీల అసమానత్వం, వారికి వున్న స్థానం, వారి హక్కులు మొదలయిన స్త్రీ వాద భావాల్ని రాశారు. ఆమె డోగ్రీ భాషలో అనేక గేయాలు, జానపద పాటలు రాశారు. తాను బాంబే వెళ్ళినతర్వాత సుప్రసిద్ధ హింది సినిమా గాయని లతా మంగేష్కర్ తో పరిచయం, స్నేహం కుదిరి డోగ్రీ పాటల్ని ఆమెతో పాడించింది. అంతే కాకుండా పద్మా సచ్ దేవ్ బాలీవుడ్ లో కొన్ని సినిమాలకు కూడా పాటలు రాశారు. వాటిలో ముఖ్యంగా 'ప్రేమ్ ప్రభాత్' లో 'మేరా ఛోటా సా ఘర్ బార్', ఆంకో దేఖీ సినిమాలో 'సోనా రే తుజే కైసే మిలూ' లాంటి పాటలు మంచి జనాధారణ పొందాయి. లతా తో పాటు ఆమె రాసిన పలు పాటల్ని మహమ్మద్ రఫీ, సులక్షణా పండిత్ లు పాడారు.. లతా మంగేష్కర్ తో తన అనుబంధాన్ని గురించి ఆమె ఒక చోట మాట్లాడుతూ అక్కా చెల్లెళ్లకంటే ఎక్కువ అన్నారు పద్మా కవిగా ఆమె డోగ్రీ తో పాటు మొదట్లో హిందీలో కూడా విరివిగా రాశారు. అది చూసిన కొంత మంది పెద్దలు 'నువ్వట్లా హింది లో మునిగి పోతే ఎట్లా? డోగ్రీ భాష సంగెతేమిటి అని ప్రశించారు. దాంతో నవడం, ఏడ్వడం సొంతంగా చేయాలి అనుకుని తన రచనల్ని డోగ్రీలోనే కొనసాగించారు.

పద్మా సచ్ దేవ్ రాసిన 'మేరీ క్విత మేరీ గీత్' కు 1969 లో సాహిత్య అకాడెమీ అవార్డు లభించింది. తర్వాత ఆమె తావి తే చన్ హాన్(RVERS OF TAAVI AND CHINAAB), నేహెరియాన్ గలియన్(DARK LANES) పోటా పోతానింబల్(FINGER-TIP FUL CLOUDLESS SKY)ఉత్తర్ వాహిని, ట్రైనితన్, అంరాయి(HINDI INTERVEWS) దివాన్ ఖానా (ఇంటర్వ్యూలు),చిట్ చితే(జ్ఞాపకాలు) తదితర అనేక రచనలు చేశారు.

తనకు పద్మశ్రీ, సాహిత్య అకాడెమీ అవార్డు తో పాటు ధీనుభాయి పంత్ లైఫ్ టైమ్ అవార్డు, సరస్వతి సమ్మాన్, కబీర్ సమ్మాన్ తదితర అనేక అవార్డులు లభించాయి. పద్మా సచ్ దేవ్ తన 600 పేజీల జీవిత చరిత్రలో ఉపయోగిం చిన నుడికారాలు ఆ ప్రాంత జీవన లయకు అద్దం పడతా యి. అంతే కాదు ఆ దుగ్గర్ ప్రాంత చరిత్ర సంస్కృతి అందులో ప్రముఖంగా చిత్రించబడింది. 'పంజాబీ భాషకు అమృతా ప్రీతం, హిందీ భాషకు మహాదేవి వర్మ ఎలాంటి వారో డోగ్రి భాషకు పద్మా సచ్ దేవ్ అంతరి వారు అనే చెప్పాలి.

ఆమె డోగ్రి భాషకు సంబంధించి ఒక గొప్ప వాగ్గేయకారిణి. అంతేకాదు ఆమె డోగ్రి జానపద సాహిత్యాన్నివెలుగులోకి తెచ్చి శాస్త్రీయతను సంపాదించి పెట్టారు

ఆమె 2021 ఆగస్ట్ నాలుగున తనువుచా లించారు. భవిష్యత్తు తరాల కోసం పద్మాసచ్ దేవ్ రచనల్ని ఆమె పాటల్ని ఆమె స్వరాన్ని భద్రపరచాల్సిన అవసరం ఎంతయినా వుంది.

పద్మా సచ్ దేవ్ ఆ రాసిన కొన్ని కవితలకు నేను చేసిన అనువాదాలు

తాత్కాలిక శిబిరం

నేను
ఇంట్లోనో స్టూడియో లోనో
ఒంటరిగా వున్నప్పుడు.
నా గమ్యం నా పక్కన నిలబడి
సున్నితంగానూ ఒకింత కపటంగానూ
సైగ చేస్తూ
నా ఒంటరితనపు భారాన్ని తగ్గిస్తుంది.
దానికి నివాసం లేదు
అయినా నేను అత్యాశతో
దాన్ని అనుసరిస్తూ వెంట వెళ్ళాలనుకుంటాను.
నా కోరిక
నా బంధాల్ని తుంచడం ఆరంభిస్తుంది
నేనొకప్పుడు
తాత్కాలిక శిబిరమనుకున్న
ఇక్కడే
ఓ పిరికి రక్షణా భావం
నన్ను వెనక్కి లాగుతుంది

జీవితం

నాకు అవసరం లేనిది
నా వద్ద వున్నప్పుడు
జీవితం
ఎంత నిండుగానూ నిర్మలంగానూ వుండేది
ఓ దారేదో
అర్థాంతరంగా ముగిసినట్టు .
ఒకప్పుడు
ఓ వంతేనేదో కలిపినట్టు

ఇంగ్లిష్: ఇక్బాల్ మసూద్
తెలుగు స్వేచ్ఛానువాదం: వారాల ఆనంద్

మాతృ భాష

" మాతృభాష"
ఓ రెల్లు తీగపై ఊగుతున్న
కొమ్మ దగ్గరికి చేరి
'ఈక' ను ఇవ్వమని అడిగాను
మొన్ననే ఒకటిచ్చాను ఇచ్చింది కొత్తదే
మరి దాన్నేం చేసావు కొమ్మ అసహనంతో అంది
ప్రతి రోజూ ఓ కొత్త పెన్ను అవసరం అయ్యేందుకు
ఏ యజమాని దగ్గరో
నువ్వేమయినా ఖాతాలు రాసే గణకుడివా.
నేను ఏ యజమాని దగ్గరా పని చేయను
దయగల దబ్బున్న యజమానురాలి
దగ్గర పనిచేస్తాను
ఆమె వద్ద నాలాగే అనేకమంది సేవకులున్నారు.
వారంతా ఆమెకు సేవలు చేసేందుకు
ఎప్పుడూ సిద్ధంగా వుంటారు
ఆ యజమానురాలు నా మాతృభాష
'డోగ్రీ'
త్వరగా నాకో ఈకను ఇవ్వు
బహుశా ఆమె నాకోసం ఎదురుచూస్తూ వుంటుంది
రెల్లు తీగ తన చేయిని తుంచి నాకిచ్చి
తీసుకో నేను కూడా ఆమె సేవకున్నే అంది.

"బాధ"

ఈ తల
ఓ బాధల పెట్టె
పిల్లాడి గిలక్కాయలా గిర గిరా తిరుగుతూ
మళ్ళీ మళ్ళీ టక టాకా శబ్దం చేస్తుంది
ఒకటికాదు ఎన్నో రకాల బాధలు నొప్పులు
గతం జ్ఞాపకాల బాధ
వృధాగా దాచి ఉంచిన రహస్యాల బాద
ఇవ్వలిటి బాధ
రేపటి బాధ.
కానీ ఒక బాధ మాత్రం
కొత్తగా పుట్టదు
అదట్లా వుంటుంది వుంటూనే వుంటుంది
ఆ బాధ "నేను"
ఆ బాధ
నేనివ్వాళ గానం చేయలేని
దుఖం నుండి పుడుతుంది.
డోగ్రి- పద్మా సచ్ దేవ్
ఇంగ్లిష్: ఇక్బాల్ మసూద్.

మనడానికి ధైర్యం సరిపోదూ!

ఏ సంపదలున్నవని సీతాకోక చిలుక..
రంగు, హంగు రెక్కలతో ఎగురుతోంది?..
పూవున గ్రోలిన చిరు మకరందం తప్ప!
ఏమున్నదని నెమలి మెరుపులీను
పింఛాలతో పురి విప్పి నాట్యమాడుతుంది?
వాన మబ్బుల ప్రేరణ తప్ప!

ఏ గనులున్నాయని రాయంచ
తేట తెల్లని వర్ణనిధియై నీట కులుకుతోంది?
నీల్లనీ, పాలని వేరు చేయగలిగే విచక్షణా జ్ఞానం తప్ప!

ఏ మరకత నిధులున్నాయని రాచిలుక
హరిత వర్ణ రంజితమై అలరారుతోంది?
తను ముక్కున కరచిన పచ్చని ఫలము తప్ప!

ఏం సాధన చేసిందని కోయిల
అంత మధురంగా పాడగలుగుతోంది?
కాకి గూటిలో పొదగబడ్డప్పటి సంఘర్షణ తప్ప!

ఏంలేదని మనిషి మనసు
మ్లానమై, వేదనాభరితమై సదా మూల్గుతోంది!
ఎన్నో ఉన్నా, ఏదో లేదన్న భావన కప్పగ!

-భాను శ్రీ తిరుమల
8074397179

నన్ను నేను నేర్చుకుంటాను...!!

పాత జ్ఞాపకం గోరుచుట్టై బాధిస్తుంది
గతపు అజ్ఞానం ఒకటి ప్రశ్నలు వేస్తూ
ఇప్పుడు వేలెత్తి అటువైపు చూపుతుంది
ఆకారము లేని మనిషికి
కొలతలు తీసుకుంటున్నట్లు....

నా మనసును సింహాసనంపై కూర్చోబెట్టి
కష్టాల తేనె తుట్టను దులుపుతాను
తలుగు తెంచుకున్న దూడలా పారిపోతూ
నా నుంచి నేను వేరవ్వాలని చూస్తాను....

నిత్యం తప్పులను వెత్తుక్కుంటూ నడుస్తూ
పక్కనున్న వాడికి లోకువవుతూ
గులాబీ పువ్వు ముల్లులా సతాయిస్తూ
ఏదో ఆనందం పంచినట్లు నవ్వుతాను...

మోయలేని బరువును గుండె మీద ఎక్కించి
బస్తా నిండా లేనిపోని ఆలోచనలు నింపి
తువ్వు పట్టిన ఇనుమును ఇంట్లో పెట్టుకున్నట్లు
తనువు నిండా ఉప్పును నింపి బాధపడుతుంటాను..

పదునైన మాటల కత్తి పక్కలో పెట్టుకొని
ప్రతి వాడికి గుచ్చుకొనేటట్లు విసురుతూ
చూపుడు వేలు సత్యములా మాట్లాడుతూ
నన్ను నేను మర్చిపోయి నిందిస్తుంటాను..

అందరినీ దూరం పెడుతుంటాను అన్నీ తెలుసని
కానీ బావిలోకప్పనని నాకు తెలుసు
నేనే దూరమై పోతున్నానని తెలుసుకోలేక
మిడిమిడి జ్ఞానం మిణుగు పురుగులా ప్రకాశిస్తే..

నన్ను నేను నేర్చుకుంటా ఇకనైనను
అక్షరాలతో హృదయాన్ని శుభ్రపరచుకొని
పాత చొక్కా ను వదిలి కొత్త చొక్కా ధరించి
సాహిత్య సువాసనలను వెదజల్లుతాను..

-కొప్పుల ప్రసాద్
9885066235

'మీరు మీ సొంతదయిన మాతృభాష లో మాట్లాడండి' ఇతర ఎన్ని భాషల్ని నేర్చుకున్నా సరే తల్లి భాషలోనే మాట్లాడండి మాతృస్థాన మిచ్చి గౌరవించండి అన్నారు సుప్రసిద్ధ డోగ్రీ భాషాకవి వాగ్గేయకారిణి పద్మా సచ్ దేవ్. ఆమె ఆధునిక డోగ్రీ భాషలో కవిత్వం రాసిన మొట్టమొదటి కవయిత్రి. సాహిత్య అకాడెమీ పద్మశ్రీ లాంటి అనేక అవార్డుల్ని అందుకున్న ఆమె డోగ్రి హిందీ భాషల్లో 60 పుస్తకాల దాకా రాశారు.

పద్మా సచ్ దేవ్ రాసిన 'మేరీ కవితా మేరీ గీత్' పుస్తకానికి ముందు మాట రాసిన సుప్రసిద్ధ హిందీ కవి రాంధారి సింగ్ దినకర్ "పద్మ కవితల్ని చదివిన తర్వాత నేను నా కాలాన్ని మూసేయాలకున్నాను... ఎందుకంటే పద్మ అసలయిన కవిత్వం రాసింది' అన్నారు.

అంతేకాదు జమ్మూ కాశ్మీర్ ను పాలించిన మహారాజ హరి సింగ్ కుమారుడు శ్రీ కరణ్ సింగ్ పద్మా సచ్ దేవ్ ఒక కవితను ఇంగ్లీశ్లోకి అనువాదం చేశారు. ఆ సందర్భంగా ఆయన డోగ్రీ భాషా గుర్తింపు కోసం దాని ప్రగతి కోసం చేసిన కృషిని వేనోళ్ల పొగిడారు.

డోగ్రీ భాషను అధికార భాషగా గుర్తించాలని రాజ్యాంగం 8వ షెడ్యూల్ లో చేర్చాలని ఆమె అప్పటి ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయి గారితో కోట్లాది సాధించారు. 2003లో డోగ్రీ ని 8వ షెడ్యూల్ లో చేర్చిన రోజును ఆమె తన జీవితంలో అత్యంత మరపురాని సంతోషకరమయిన రోజు అన్నారు. అంతే కాదు డోగ్రీ భాష స్వతంత్రమయిన భాష అది ఒక ప్రాంతపు మాండలికం కాదు అని కూడా అన్నారు. అందుకే ఆమెను డోగ్రి భాషకు మాతృమూర్తి అంటారు. వాస్తవానికి డోగ్రీ జమ్మూ కాశ్మీర్ లోని జమ్మూ ప్రాంతంలోని 50లక్షల మందికి పైగా ప్రజలు మాట్లాడతారు. పాకిస్తాను లో డోగ్రిని పహాడీ' అని పిలుస్తారు. డోగ్రీ మాట్లాడే వారిని డోగ్రాలనీ, డోగ్రీ మాట్లాడే ప్రాంతాన్ని దుగ్గర్ అనీ పిలుస్తారు. అలాంటి డోగ్రీ భాషలో ప్రధానంగా కవిత్వం పాటలు, కథలు ఆత్మకథ, జ్ఞాపకాలు రాసిన పద్మా సచ్ దేవ్ మంచి గాయని. ఆమె స్వరం చిన్నప్పటినుండే కంచు మొగినట్లు వుండి అందరినీ ఆకర్షించేది. 1940, 17 ఏప్రిల్ రోజున పురామండల్ లో జన్మించిన ఆమె కుటుంబం

సాహితీ స్రవంతి

-వారాల ఆనంద్
9440501281

జీవన సార్థకత

గాలి విజృంభించి చల్లారుతుంది
వెలుగు విస్తరించి అస్తమిస్తుంది
అది జీవితానికి సుఖం. ప్రాణం.
వర్షం కురిసి కురిసి ఆగిపోతుంది
అది ప్రాణం పోస్తుంది
నేల తడిసి తడిసి పంటనిస్తుంది
ఆకలి తీరుతుంది
సాగరం కెరటాలలో ఆనందం
కనులలో అందం ఆనందం ఇస్తుంది
మొక్కలు పెరిగి పెరిగి చెట్లవుతాయి
అరణ్యం సంతోషిస్తుంది
మొక్కలు నాటిన ఆ చేతులకు ప్రణమిల్లుతుంది
అరణ్యం పెరిగి ప్రకృతిని రక్షిస్తుంది
ప్రకృతి మనిషికి కలకాలం తోడుంటుంది
జీవజాలంలో ఆనందం
ప్రకృతి జీవుల రక్షణ
ప్రకృతి మనిషికి సంపద
మనిషిలో మంచి పెరిగి
మానవత్వం వికసిస్తుంది
మానవత్వం సమాజ రక్షణ
నైతికత మనిషికి మూలం
క్రమశిక్షణ కుటుంబానికి అందం
మనిషి ఉన్నతికి మూలం
నేర్పు ఓర్పు సహనం సహాయం
జీవన సార్థకత

-సిరిసిల్లా గఫూర్ శిక్షక్
9849062038

చెరువుల పండుగ

పరైలు వారిన చెరువులలో
పల్లేర్లు మొలిసినది నాటి ముచ్చట
మిషన్ కాకతీయతో చెరువుల పూడికతీత
వాన చినుకుల కలయిక కాలువలై
వాగులు వంకలతో చెరువు అలుగుపారి
పులకరింత నింపే శుభవేళలో
కాళేశ్వర గోదావరి నీటి పరవళ్ళు తోడై
దశాబ్దకాలంగా తెలంగాణ మాగాణం
పసిడి పంటల కల్పవల్లిగా
సిరిసంపదలకు నిలయమైంది
కొర్రమీను, బొచ్చెలు, పరక పిల్లలతో
మృత్స్య సంపదతో చేపల పులుసు
ఊరూర సుగంధమైంది
పచ్చని ప్రకృతితో నిత్యం చిరుజల్లుల సందడితో
పంచెవన్నెల ఒయల వయ్యారమై
ప్రతి చెరువు ట్యాంక్ బండ్ గా మారింది
కరువు కోరల్లో
కొట్టుమిట్టాడిన నాటి తెలంగాణం
రైతన్నల చిరునవ్వుల దరహాసమై
దశాబ్ద కాలంగా
బతుకమ్మలను ఒడిలో నింపుకున్న గంగమ్మ
నేడు చెరువుల పండుగై
కోలాహలం నిండుకుంది
కుల మతాలకతీతంగా
చిన్న పెద్దలను స్వాగతించి
చెరువులే మన బ్రతుకు దెరువు అంటూ
జల హారతి విందు వినోదాలతో
చెరువుల పండుగ
దరువు మారుమ్రోగుతుంది

-ఉంద్రాళ్ళ రాజేశం
9966946084

సాహిత్యంలో కోకిల స్వరం
"డాక్టర్ రాచకొండ నరసింహశర్మ"

వైద్యం తన వృత్తి అయితే, సాహిత్యం ప్రవృత్తిగా సాగిన జీవితం ఆయనది. రెండింటికి సమన్యాయం చేసిన సవ్యసాచి డాక్టర్ శర్మగారు. ఇప్పటికి 99 సంవత్సరాల వయసులో తన శ్వాసలో భాగమైన సాహిత్యాన్ని రోజూ పలకరించడం ఆయన దినచర్యల్లో ఒక సాధారణ భాగంగా మారిపో యింది.

డా॥ రాచకొండ నరసింహశర్మ ఆగష్టు 28న 100 సంవత్సరాల వయసులోకి అడుగు పెడుతున్న సందర్భంగా...



డాక్టర్ రాచకొండ నరసింహశర్మ, డాక్టర్ అన్నపూర్ణ దంపతులు

ప్రతి మనిషికి జీవితం ఉంటుంది. కొన్ని జీవితాలు మాత్రమే చరిత్రలుగా మిగిలి పోతాయి. ఆ చరిత్ర పూటలలో తొంగిచూసే విశేషాలు, ఆ వ్యక్తి వ్యక్తిత్వ సంపదలకు ఒక దేశపు జెండాలా ఎగురుతూ ఉంటాయి. వృద్ధాప్యంతో సంబంధం లేకుండా నిత్య నూతన యవ్వనంతో మనసు, ఆ మనసులోని భావాలు తొనికి సలాడటం అతి తక్కువ మందికే ఆ వరం సాధ్యం. దానికి తోడు సాహిత్య సహవాసం ఆ వ్యక్తికి తోడైతే అతడి చేతిలోని కలం అందించే సృజనాత్మకత, జలపాతాన్ని తలపించే వేగంతో సాగిపోవటం అతిసాధారణ విషయంగా మిగిలిపోతుంది. ఆరోగ్యవంతమైన ఆలోచన కవిత్వ రూపంలోకి మారినప్పుడు రెక్కలతో వాలిపోయే అక్షరాలు ఆ సాహితీవేత్త చుట్టూ మామిడాకు తోరణాలై అదనపు ప్రాణవాయువును అతడికి అందిస్తూ ఉంటాయి. ధారగా కురిసే వర్షంలా సాహిత్యం కురుస్తున్నప్పుడు, ఆ మనిషి ఆయువుకు వందేళ్లు అతిచిన్న సంఖ్యగా కనిపిస్తూ ఉంటుంది. అప్పుడు అతని మాటల్లో ధాటి, భావాల్లో సెగలు పోటీపడి ఉత్తమ కావ్య ఆవిష్కారానికి షామియానాలను సిద్ధం చేస్తూవుంటుంది. చుట్టూ పద్యాలు పరదాలై వ్రేలాడుతూవుంటే, వచనం కవిత్వపు పట్టుచీరతో నవవధువులా పేజీల పెళ్లి మండపంలోకి అడుగుపెడుతూ ఉంటుంది. ఆ వైభవానికి సాహిత్యం మంగళ శాసనాలు రాస్తూవుంటే, దేవతలను కాదని, స్వర్గం సరాసరి ఆ ఇంటి గడపల్లో తన కుడికాలు మోపడానికి సిద్ధంగా ఉంటుంది. ఈ అపురూపమైన అనుభవాలను తన ఖాతానిండా నింపుకున్న సాహితీవేత్త డాక్టర్ రాచకొండ నరసింహశర్మ.

వృత్తిపరంగా శర్మగారు కొన్ని దశాబ్దాలపాటు అమెరికాలో వైద్యసేవలు అందించిన నేపథ్యం చాలా ఘనమైనది. రోగులను స్నేహితులుగా భావించి, ఆయన సంభాషించిన మాటల తీరుతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఆయుస్సును పెంచుకున్న అమెరికన్ల సంఖ్య చాలా గణనీయంగానే ఉండేది. వైద్యవృత్తికి తన అంకితభావాన్ని నైవేద్యంగా సమర్పించిన ప్రతి సందర్భం ఆయన సంతోషం, సంతృప్తుల జాబితాలో మొదటి స్థానాన్నికైవసం చేసుకుంటూ ఉండేది. ఒక డాక్టర్ గా గడించిన అపారమైన అనుభవం రాచకొండ వారి పేరును మేనుపర్వత రూపంలోకి మార్చగలిగింది. వైద్యం తన వృత్తి అయితే, సాహిత్యం ప్రవృత్తిగా సాగిన జీవితం ఆయనది. రెండింటికి సమన్యాయం చేసిన సవ్యసాచి డాక్టర్ శర్మగారు. ఇప్పటికీ 99 సంవత్సరాల వయసులో తన శ్వాసలో భాగమైన సాహిత్యాన్ని రోజూ పలకరించడం ఆయన దినచర్యల్లో ఒక సాధారణ భాగంగా మారిపోయింది.

సుప్రసిద్ధ కథ, నవల, నాటక రచయిత కీర్తిశేషులు రావిశాస్త్రి గారి సోదరుడు డాక్టర్ రాచకొండ నరసింహ శర్మ. వీరి తండ్రిగారు తుంపాలకు చెందిన రాచకొండ నారాయణమూర్తి. తల్లిగారు శ్రీమతి సీతారామలక్ష్మి. వీరికి నలుగురు కుమారులు, ఒక కుమార్తె. అబ్బాయిలలో మూడవ సంతానం డాక్టర్ రాచకొండ నరసింహశర్మ. ఈ వంశానికి చెందిన పూర్వీకులలో కొన్ని కుటుంబాలు తెలంగాణలోని రాచకొండ ప్రాంతంనుండి వందల ఏళ్ల క్రితం ఇతర ప్రాంతాలకు వెళ్లడం జరిగింది. అందులో ఒక కుటుంబం విశాఖపట్నం జిల్లాలో స్థిరపడ్డారని కొన్ని చారిత్రిక సత్యాలు వెల్లడిస్తున్నాయి. సుమారు 300 సంవత్సరాల క్రిందట తుమ్మపాలలో స్థిరపడిన గురుభట్టు గారు వీరి ఆదిపురుషుడని ఆ కుటుంబసభ్యులు పేర్కొనటం గమనార్హం. డాక్టర్ నరసింహశర్మ గారి తండ్రి నరసింహమూర్తి విశాఖపట్నంలో స్థిరపడ్డారు. ఆయన న్యాయశాస్త్రం అభ్యసించారు. అపద్దాలాడవలసిన అవసరాన్ని ఆశ్రయించే ఆ న్యాయవాద వృత్తిని వదిలి, న్యాయంగా, ధర్మంగా బ్రతికే వ్యవసాయ వృత్తిని ఆయన ఎన్నుకున్నారు. అందులో ఆయన అప్పటికి ప్రాచుర్యంలో ఉన్న ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి, ఆదర్శ రైతుగా అందరి మన్ననలను పొందారు.

డాక్టర్ రాచకొండ నరసింహశర్మ, డాక్టర్ అన్నపూర్ణ దంపతులను విశాఖవాసులు ఘనంగా సన్మానించిన చిత్రం.

డాక్టర్ రాచకొండ నరసింహశర్మ గారు శ్రీకాకుళం పట్టణంలో 28-8 -1924న మాతామహుల ఇంట జన్మించారు. విశాఖపట్నం పూర్ణటాకీస్ ప్రక్కనుండిన వీధి బడిలో ఆయన విద్యాభ్యాసం జరిగింది. అనంతరం విశాఖలోని ఏ.వి.యన్. హైస్కూల్లో చేరారు. అసాధారణ ప్రజ్ఞావంతుడైన నరసింహశర్మగారు 13 ఏళ్లకే ఎస్. ఎస్. ఎల్. సి పాసయ్యారు. ఆ వెంటనే శర్మ గారి చదువు విషయంలో ఒక ఏడాది విరామం ఏర్పడింది. ఆ ఖాళీ సమయంలో టైపు నేర్చుకుని లోయర్ పాసయ్యారు. తండ్రి, తనని వ్యవసాయం మీద దృష్టి పెట్టమన్నారు. ఇష్టపడని నరసింహశర్మగారు ఆ తరువాత ఏ.వి.ఎన్. కళాశాలలో ఇంటర్మీడియట్ ఎం.పి.సి. గ్రూపులో చేరారు. అస్వస్థత కారణాలవల్ల మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్ష రాయలేకపోయారు. కానీ సెప్టెంబర్ లో జరిగిన పరీక్షల్లో నాలుగు సబ్జెక్టులలో డిస్టింక్షన్ వచ్చింది. సాధారణంగా ఇంటర్ ఎం.పి.సి గ్రూపులో పాసయ్యిన వారు ఇంజనీరింగ్ కోర్సులలో చేరుతారు. అప్పట్లో ఎం.పి.సి గ్రూపులలో పాసైన వారిని సైతం మెడిసిన్ లో చేర్చుకునే అవకాశం ఉండేది. ఆ వెసులుబాటుతో శర్మగారు మెడిసిన్ సీటుకు దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్ లో అత్యున్నత మార్కులు సంపాదించడంతో మెడిసిన్ లో ప్రవేశం ఆయనకు లభించింది. 1942- 48 మధ్యకాలంలో ఆయన విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఎం.బి.బి.ఎస్ కోర్సును 24 వ ఏటనే పూర్తి చేశారు. ఆ కళాశాల ఆంధ్ర రాష్ట్రంలో అప్పటికి తొలి వైద్య కళాశాల.

బాల్యం నుంచి చదువు ధ్యాసతో నిత్యం గంభీరంగా చిలిపి పనులకు దూరంగా ఉండే నరసింహశర్మగారు మెడిసిన్ చదువుతున్న రోజుల్లో సహధ్యాయిని అన్నపూర్ణ గారిని ప్రేమించారు. శర్మ గారి ప్రేమను తెలుసుకున్న అన్నపూర్ణ గారు తన ఇష్టాన్ని పెళ్లి దాకా తీసుకెళ్లారు. వర్ణాంతర వివాహాలు జరగడం సులభం కానీ ఆ రోజుల్లో, అన్నపూర్ణ గారి తల్లిదండ్రులు వీరి వివాహానికి మొదట ఆంగీకరించకపోయినా, ఆ తరువాత వీళ్ళిద్దరి పెళ్ళికి మనస్పూర్తిగా వొప్పుకున్నారు. విశేషమేమిటంటే ఇవన్నీ ఎంతైనా అవసరం. ఈ శక్తులన్నింటినీ చాలాకాలం క్రిందటే తన అస్త్రాలుగా మార్చుకున్న సాహిత్య తపస్వి డాక్టర్ శర్మగారు. ఒక తపన, ఒక ఆసక్తి, ఒక అధ్యయనం, ఒక దీక్ష, ఒక సంకల్పం, రక్తంలో జీర్ణించుకుపోయిన ఒక సాహిత్య నేర్పరితనం.... ఇవన్నీ కలిసి. ఒక సమూహంగా ఏర్పడి, సమిష్టిగా శ్రమిస్తే, కాలంతో పాటు నిలిచే సాహిత్య సృష్టికి శ్రీకారం జరుగుతుందని నిరూపించిన సాహితీవేత్త డాక్టర్ రాచకొండ నరసింహ శర్మ.

విశాఖపట్నం మిస్సెస్ ఎ.వి.ఎన్. కళాశాలలో రావిశాస్త్రి 'అక్షర స్ఫూర్తి' పుస్తక ఆవిష్కరణ సభలో ఆచార్య అయ్యంగారి సీతారత్నం, శ్రీమతి పార్వతి, ఇతర సాహితీవేత్తలతో డాక్టర్ శర్మగారు.

ప్రసన్న భారతి ఆధ్వర్యంలో జరిగిన కథావిష్కరణ సభలో డాక్టర్ శర్మగారి సోదరి డాక్టర్ నిర్మలగారిని సన్మానిస్తున్న ఎం.వి.వి.ఎస్.మూర్తి, ఆచార్య పి.వి. కృష్ణయ్య, ప్రసన్న భారతి సర్వేశ్వరప్రసాద్, కవి మంగు శివరామకృష్ణ.

విశాఖపట్నం మిస్సెస్ ఎ.వి.ఎన్. కళాశాల లీటరరీ ట్రస్టు వారికి, డా॥ శర్మ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ. చిత్రంలో ఆచార్య అయ్యంగారి సీతారత్నం, శ్రీమతి పార్వతి తదితరులు.

విశాఖపట్నం మిస్సెస్ ఎ.వి.ఎన్. కళాశాల లీటరరీ ట్రస్టు వారికి డా॥శర్మ లక్ష రూపాయలు విరాళం ప్రకటించి, పేద విద్యార్థులకు, ఆర్థిక సహాయం అందిస్తూ.. చిత్రంలో ఆచార్య అయ్యంగారి సీతారత్నం, శ్రీమతి పార్వతి తదితరులు.

నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా వచ్చి వధూవరులను ఆశీర్వదిస్తూ పద్యాలు చదివారట. డాక్టర్ శర్మగారు హౌస్ సర్జన్ పూర్తయ్యాక 1952లో ఆంధ్రరాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాఖలో ప్రవేశించారు. 1959లో శర్మగారు జనరల్ మెడిసిన్ లో ఎం.డి పట్టాను పొందారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో పనిచేశాక, వైద్యరంగంలో పరిశోధన చేయాలనే తలంపుతో అమెరికా వెళ్లారు. అమెరికా వెళ్ళాక ఆర్థిక సమస్యలను అధిగమించడానికి అక్కడ ప్రభుత్వ వైద్య కళాశాలలో డాక్టరుగా చేరారు. ఆ తరువాత రెండేళ్లకు అన్నపూర్ణ గారు పిల్లలతో సహా అమెరికా వచ్చి కాలక్రమంలో అమెరికాలో అంతా స్థిరపడిపోయారు. ఆ దంపతులకు నలుగురు సంతానం. సుధాకర్, జ్యోతి, రమేష్, మరియు సంధ్య. ఆదర్శవంతమైన దాంపత్యానికి అపురూపమైన సంతానం తోడైంది. వీరి సంసారం సంతోషాల అమృతాన్ని సొంతం చేసుకుంది. 1967 - 2004 మధ్య శర్మ గారు అమెరికాలోనే నివాసం ఉన్నారు.

శర్మ గారి జీవితంలో సాహిత్యపు అధ్యాయం నేటికీ అంటే ఆయన వయసు 99లో సైతం నిత్యనూతనంగా కొనసాగుతూనే ఉంది. 20 ఏళ్ల వయసు నుంచి ఇప్పటివరకు శర్మగారు ఆంగ్లంలో, తెలుగులో కవిత్వం రాస్తూనే ఉన్నారు. 1960 - 63లో స్వార్థం, మానవుడు అనే వచన కవితలు ఆంధ్రజ్యోతి వార పత్రికలో ప్రచురితమయ్యాయి 1971 - 72 మధ్య చాలా ఆంగ్ల కవితల్ని తెలుగులోకి అనువదించారు. 1972 - 84 మధ్య ఆయన రాసిన ఆంగ్ల కవితలు అమెరికాలోని పత్రికలు ప్రచురించాయి. 1996 - 2002 మధ్యకాలంలో ఆయన వచన కవితలు అమెరికాలోని తెలుగు జ్యోతి, తానా పత్రికల్లో ప్రచురించడం జరిగింది. 1995 నుంచి పద్య కవితలు ఎక్కువగా రాశారు. 2004లో ఇండియా తిరిగి వచ్చి విశాఖపట్నంలో స్థిరపడ్డాక, తెలుగు కవిత్వం, కవిత్వానువాదాలు విస్తృతంగా చేశారు. 2005 నవంబరులో 'అనురాగాలు ఆత్మీయతలు' కవితా సంపుటిని వెలువరించారు. అందులో పద్య కవితలూ ఉన్నాయి, వచన కవితలూ ఉన్నాయి. ఈ సంపుటిలో తన బంధువులు, స్నేహితులపై గల ప్రేమాభిమానాలను కవితల రూపంలో శర్మగారు వ్యక్తం చేశారు. దివంగతులైన బంధువులకు స్మృత్యంజలి ఘటించారు. ఈ కవిత్వం ఆప్త స్మృతి కోవలోకి చేరుతుంది. ఇందులోని 'అమ్మా నాన్న' కవితలో తన తల్లి దండ్రుల ప్రేమను, వాళ్ళ త్యాగాలను గుర్తుచేసుకుంటూ ఎన్నో పద్యాలు రాశారు.

2007లో తొలి ముద్రణ పొందిన 'పడమటి సంధ్యారాగం' ద్వారా 41 తరువాత వీళ్ళిద్దరి పెళ్ళికి మనస్పూర్తిగా వొప్పుకున్నారు. విశేషమేమిటంటే ఆంగ్ల కవితలకు తెలుగు అనువాదాన్ని అందించారు. అందులో ఎక్కువ భాగం కవితల్ని అమెరికాలో ఉండగానే అనువదించారు. ఇందులోని కవితల్ని తెలుగు జ్యోతి, తానా, తెలుగు భారతి, భావవీణ, చైతన్య కవిత, ప్రసన్న భారతి... మొదలైన పత్రికలలో ప్రచురితమయ్యాయి. ఈ పుస్తకం 2013లో మలిముద్రణ కూడా పొందడం విశేషం. 2012లో ప్రచురితమైన 'ది హ్యూమన్ టచ్ అండ్ అదర్ పోయెమ్స్' అనే పుస్తకం ప్రచురితమయింది. అందులో 93 ఆంగ్ల కవితలు ఉన్నాయి. ఇందులోని కొన్ని కవితలు అమెరికా పత్రికలలోనూ, ఇండియా పత్రికలలోనూ ప్రచురించబడ్డాయి. అందులోని కవితలను శర్మగారు ఐదు భాగాలుగా విభజించారు. ఒకటి, రెండు భాగాలలో ఆంగ్ల కవితలు ఉన్నాయి. మూడవ భాగంలోని కవితలు శర్మగారు తన

ధర్మపత్ని అన్నపూర్ణ గారిని ఉద్దేశించి, బహుశా 1946లో రాసిన ఆంగ్ల కవితలివి. ఇందులో కొన్ని ఆంగ్ల కవితలను 'అన్నపూర్ణాక్షరం' పేరుతో 2012లో కవి, విమర్శకుడు రామతీర్థ వచన కవితలుగా తెలుగులోకి అనువదించారు. రాచకొండ వారి 'ఫ్రమ్ టూ మై వైఫ్' అన్నపూర్ణ

శీర్షికన రాసిన ఆంగ్ల పద్యాన్ని బులుసు వారు రెండు ఉత్పలమాలల్లో ఆంధ్రీకరించారు. నాలుగవ భాగంలో సుప్రసిద్ధ తెలుగు కవుల కవితలకు శర్మగారి ఆంగ్లానువాదాలు ఉన్నాయి. ఐదో భాగంలోని కవితలు శర్మ గారి సంతానం, మనుమలు, మనవరాలు, సమీప బంధువులను ఆశీర్వదిస్తూ వెలువరించినది.

2014లో 'అయితే..' ఆంగ్ల కవితాసంపుటి ప్రచురరితమయింది. అందులో 18 మంది ఆంగ్ల కవుల కవిత్వానువాదాలు ఉన్నాయి. ఈ సంకలనం అనుబంధంలో ఆయా కవుల జీవనరేఖల్ని సైతం అందించడం జరిగింది. 2016 ఆగస్టులో 'సంధ్యారాగం' పుస్తకం ప్రచురితమయింది. సుప్రసిద్ధ తెలుగు కవయిత్రి సుంకర వెంకమాంబ గారి కవితలకు శర్మ గారి ఆంగ్లానువాదం ఈ సంపుటి.

42 తెలుగు కవితలకు డాక్టర్ శర్మ గారి ఆంగ్లానువాద పుస్తకంగా 'స్మైల్ టియర్స్ అండ్ మోర్' 2016లో సెప్టెంబర్ లో విడుదలైంది. ఇందులో ఆంగ్ల అనువాదంతో పాటు, తెలుగు మూలం కవితలను సైతం పొందుపరిచారు. దీనికి తోడు 18 మంది కవుల సంక్షిప్త పరిచయాన్ని కూడా అందించారు. ఎలిజబెత్ బేరేట్ బ్రౌనింగ్ ఆంగ్ల కవయిత్రి రాసిన సోనేర్స్ ఫ్రం ది పోర్చుగీస్ బై ఎలిజబెత్ బేరేట్ బ్రౌనింగ్' ను తెలుగులోకి రసరమ్యంగా శర్మగారు అనువదించారు.

ఏడు తెలుగు కథలకు డాక్టర్ రాచకొండ శర్మగారు ఆంగ్లానువాదం చేసి, 'ఎవబిజీనిజీ రాజీతీఎజీ జీనిట నీబిష్ఠవతీ రాబినీతీతివబ' పేరిట సంకలనాన్ని విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని కుప్పంలోని ద్రవిడ విశ్వవిద్యాలయం వారు 2018లో ముద్రించారు. 'మైదానంలో సూర్యోదయం' కవితా సంపుటి 2019లో ప్రచురితమైంది.

ఇందులో 70 ఆంగ్ల కవితల అనువాదాలున్నాయి. 2022 జనవరిలో శర్మగారి 'సౌందర్యంలో నడుచునామె' అనువాద సంకలనం ప్రచురితమయింది. ఇందులో 40 మంది ఆంగ్ల కవుల 60 తెలుగు అనువాదాలు ఉన్నాయి. 'పంజరంలో పక్షి' శర్మగారి రాబోతున్న అనువాద కవిత సంపుటి. ఇందులో 40 ఆంగ్ల కవితలు తెలుగులోకి అనువదించబడ్డాయి.

అత్యధిక ఆంగ్ల కవుల సాహిత్యాన్ని అనువాదం పేరుతో తెలుగు వారికి పరిచయం చేసిన ఘనత డాక్టర్ రాచకొండ నరసింహశర్మ వారిదే. ఆంగ్ల కవితా మాధుర్యాన్ని ఆయా కవులు వ్యక్తం చేసిన జీవన తాత్వికతను, సందేశాన్ని తెలుగు పాఠకులకు సరళ సుందరంగా అందించి కవిగానే గాక, ఉత్తమ అనువాదకులుగా డాక్టర్ శర్మ గారిని తెలుగు సాహితీలోకం గుర్తించింది. తెలుగునేల నలుమూలల నుండి లబ్దప్రతిష్టులైన సాహితీవేత్తలు ఆయన సాహిత్య సంపదను కొనియాడిన సందర్భాలు లెక్కకు తేలని సంఖ్యలో ఉన్నాయి. రాచకొండ శర్మ గారిది పరిపూర్ణ వ్యక్తిత్వం. సాధారణంగా మనుషులకు ఉండే బలహీనతలు వారికి లేవు. గుండెకు శస్త్రచికిత్స జరిగింది. మైగ్రేన్ తలనొప్పి ఒకప్పుడు ఉండేది. కాలక్రమేణ అది తగ్గిపోయింది. 99వ ఏట సైతం నిరంతరం ఆత్మీయులతో మాట్లడుతూ, కవిత్వం రాయటం కొనసాగిస్తూనే వున్నారు. ఈ వయసులో సహజంగా ఉండే మరుపు, చిరాకు, విసుగు, కోపం వారిలో అసలు కనిపించవు. శతవసంతాలు సమీపిస్తున్నా శర్మ గారి ఆలోచనలు ఎప్పుడూ నూతనంగానే ఉంటున్నాయి. ప్రకృతిని, మనిషిని ప్రేమించే వ్యక్తిగా, భావుకత పుష్కలం గా ఉన్న కవిగా వీరికి 'సాహిత్య రత్న' అన్న పదం సార్థకమవుతోంది.

విశాఖ సాహితీ నిర్వహించిన సాహితీ సభలో ప్రసన్న భారతి పత్రిక సంపాదకులు కొండేపూడి సుబ్బారావు, ఆచార్య జి.వి.ఎస్.ఎల్. నరసింహరాజు గార్లతో డాక్టర్ శర్మ.

ఆధునిక తెలుగు కవిత్వానికి 120 ఏళ్ల చరిత్ర ఉంది. కవిత్వం ఒక అనుభూతి. ఒక రసానుభూతి. కవిత్వం మానవ వేదనల, మానసిక శోధనల ప్రయోగశాల. ప్రపంచ మానవాళిని మానవత్వం వైపు నడిపించే ఇంద్రియాల ఇంద్రజాలమే కవిత్వం. వర్తమానంలో కవిత్వాన్ని కొన్ని వేలమంది రాస్తున్నారు. అసలు సిసలైన కవిత్వ సృజనకారుల కోసం జల్లెడ పడితే గట్టిగా నిలిచే వారిసంఖ్యలో తన స్థానాన్ని పదిలం చేసుకున్న సాహితీవేత్త డాక్టర్ రాచకొండ నరసింహశర్మ. కవికి జీవితమే కవిత్వం, అన్న సిద్ధాంతానికి దశాబ్దాలుగా అంకితమైపోయి, 99 సంవత్సరాల వయసులో సైతం కవిత్వం పల్లకీని మోస్తున్న సాహిత్య ఆరాధకులు ఆయన. నిత్య జ్వలిత కవనమనే జెండా తప్ప, మరి ఏ ఎజెండా లేని నిజాయితీపరమైన నిబద్ధత కలిగిన కవిగా సాహితీ లోకంలో ఇప్పటికే డాక్టర్ శర్మగారు సుప్రసిద్ధులు.

విశాఖ పౌర గ్రంథాలయంలో డాక్టర్ శర్మ రచించిన 'అయితే' పుస్తక ఆవిష్కరణ సభలో, ఆచార్య మలయవాసిని, పేరి రవికుమార్, ప్రసన్న భారతి సర్వేశ్వర ప్రసాద్, డాక్టర్ నిర్మల, వేముగంటి వాసుదేవరావు

విశాఖపట్నం మిస్సెస్ ఎ.వి.ఎన్. కళాశాలలో రావిశాస్త్రి 'అక్షర స్ఫూర్తి' పుస్తక ఆవిష్కరణ సభలో ఆచార్య అయ్యంగారి సీతారత్నం, శ్రీమతి పార్వతి, సత్కారం అందుకున్న డాక్టర్ శర్మ.

విశాఖపట్నం మిస్సెస్ ఎ.వి.ఎన్. కళాశాలలో రావిశాస్త్రి 'అక్షర స్ఫూర్తి' పుస్తక ఆవిష్కరణ సభలో సత్కారం అందుకుంటున్న డాక్టర్ రాచకొండ నరసింహశర్మ.

ఆగష్టు 28న విశాఖపట్నంలో డా॥ రాచకొండ నరసింహశర్మ జన్మదిన వేడుకల్లో ప్రసంగిస్తున్న కవి, రచయిత డా॥ కె.జి.వేణు.

అంచనాలకు మించిన ఆలోచన విధానం, విషయాలను అనుసంధానపరిచే అవగాహన నేర్పరితనం, రచనా ప్రవాహంలో అంతుచిక్కని చక్కదనాన్ని చిక్కదనంగా మార్చగల సాహిత్య మేధావితనం అన్నిటికీమించి రచనా శిల్పానికి సొగసులు అద్దగల అనుభవపూర్వకమైన సాహిత్య సాధికారత.... ఇవన్నీ ఎంతైనా అవసరం. ఈ శక్తులన్నింటినీ చాలాకాలం క్రిందటే తన అస్త్రాలుగా మార్చుకున్న సాహిత్య తపస్వి డాక్టర్ శర్మగారు. ఒక తపన, ఒక ఆసక్తి, ఒక అధ్యయనం, ఒక దీక్ష, ఒక సంకల్పం, రక్తంలో జీర్ణించుకుపోయిన ఒక సాహిత్య నేర్పరితనం.... ఇవన్నీ కలిసి. ఒక సమూహంగా ఏర్పడి, సమిష్టిగా శ్రమిస్తే, కాలంతో పాటు నిలిచే సాహిత్య సృష్టికి శ్రీకారం జరుగుతుందని నిరూపించిన సాహితీవేత్త డాక్టర్ రాచకొండ నరసింహ శర్మ.

ఆర్ద్రత ,సాంద్రత, సందేశాలు పోటీపడి సాగే డాక్టర్ శర్మ గారి కవిత సంకలనాలలోని భావసంపదలతో సహవాసం చేసే ప్రతి పాఠకుడికి అతీతమైన ఎన్నో అనుభూతులు, రంగుల హరివిల్లులై, వారి సాహిత్య అభిరుచి కొనసాగింపుకు ఒక చక్కటి రాచమార్గాన్ని నిర్మించి బహుకరిస్తున్నాయి. మూలరచనలోని పట్టును, సౌందర్యాన్ని, భావోద్వేగ భావస్వరూపాలను... ఉత్తమ స్థాయిలో అనువాదంలో సైతం కొనసాగిస్తూ, ప్రాచీన ఆంగ్లకవులు పాటించిన సూక్ష్మ పరిశీలనను, అనుకరణను, ఊహ కల్పనను, సృజనాత్మకత శిల్ప చతురతను ప్రశంసనీయమైన స్థాయిలో వాటిని తన అనువాద అక్షరాలకు తలపాగా లుగా మలచటంలో డాక్టర్ శర్మ గారి ప్రతిభ, పట్టాభిషేక అర్హతను సంపూర్ణంగా సంపాదించుకుంది.

తెలుగు అనువాదం ద్వారా ఎంతో సారవంతమైన విలువైన ప్రశస్తమైన ఆంగ్ల సాహిత్యాన్ని మరోసారి తరగని సంపదలా తెలుగు వారికి అందించిన డాక్టర్ రాచకొండ నరసింహశర్మ గారికి, వారి జన్మదిన సందర్భంగా హృద యపూర్వక అభినందనలు అందజేద్దాం.

(డాక్టర్ రాచకొండ నరసింహశర్మ 28-8- 2023 తేదీన 100 సంవత్సరాల వయసులోకి అడుగుపెడుతున్నారు)

-డా. కె.జి. వేణు,
98480 70084

"ఆమె పదం" ఆద్యంతం ఆలోచనాత్మకం!

మూఢ విశ్వాసాల ఊచల్ని వంచేయాలన్న సంకల్పంతో.. అతివ శ్రమ దోపిడీకి అంతే లేని నేపథ్యం లో ఆమె మేధస్సుకు పదును పెట్టు కుంటూ.. ఆమె పథాన్ని మరింత విస్తృత పరుచుకుంటూ.. ఆమె రక్తా శ్రువులను రక్తాక్షరాలుగా మలుచు కుంటూ.. తన పదాలన్నీ చిన్న చిన్న అడుగులైనా. ఆత్మ విశ్వాసంతో.. స్వాభిమానంతో.. సమాజంలోని అమానవీయ సంఘట నలపై కలాలను ఎక్కుపెట్టడం ఆ హ్వానించ దగింది. ఆమె పదాన్ని సమాజం ఇకనైనా తలకెక్కించుకోవాలన్న ఆకాంక్షతో.. ప్రజాస్వామిక రచయి త్రుల వేదిక "ఆమె పదం" కవితా సంకలనాన్ని వెలువరించి మహిళా చైతన్యానికి.. దోహద పడటం స్వాగ తించదగింది. ప్రముఖ కవయిత్రులు అనిశెట్టి రజిత, పి. రాజ్యలక్ష్మి, శాంతి ప్రబోధగార్ల సంపాదకత్వం లో రూపు దిద్దుకున్న ఈ సంకలనం లో 31 మంది కవయిత్రుల కవితలు కొలువుదీరాయి. కవిత్వం ఎంత సామాజికమో అంత వ్యక్తిగతమనీ.. వ్యక్తిగతమంతా రాజకీయమేనన్న ఎరుకని తెచ్చిన స్త్రీవాదం, వంటింటి రాజకీయాలు కూడా సామాజిక ఆచరణలోకి వస్తా యని తెలియ జెబుతూ ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక తమ సంస్థకు సంబంధించిన 31 మంది సభ్యులతో ఈ సంకలనాన్ని తీర్చిదిద్దడం ప్రశంసనీ యం. స్త్రీవాదానికి పెద్దపీట వేస్తూ కవయిత్రులందరూ.. తమ అంత రంగంలో గుట్టుగా, గుట్టగా గూడు కట్టుకున్న భావాలను.. మదిలో సవ్వడి చేసే సంఘర్షణలను.. సమాజంలోని స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను, మహిళా వివక్షను చూసి చలించి.. భావోద్వే గంతో రాసిన ఇందలి కవితలన్నీ ఆర్థతతో రూపుదిద్దుకున్నాయి. "పంజరాలు" శీర్షికతో శీలా సుబ్రద్రాదేవిగారు రాసి న కవితలో ప్రతి పంక్తీ అర్థవంతం గానూ.. ఆలో చనాత్మకంగా ఉండటం విశేషం..

అందానికి కొలబద్దలతో
శరీరాన్ని రకరకాలుగా
చెక్కుకొని
కన్నీటి బిందువుల్ని సైతం
ముత్యాల్లా అలంకరించుకుని
అందాల లోకంలోనే.. ఆనం
దాన్ని ప్రదర్శిస్తూ
ముక్కుకి ప్లాస్టిక్ చిరునవ్వు
వేలాడేసుకుని
బయట వేనవేల పక్షులు
సౌందర్య పంజకంలో
చిక్కుకున్నాయని
వాపోయారు.
మూఢ విశ్వాసాల ఊచల్ని

వంచేయాలని ప్రయత్నంలో మేము అంటూ చక్కని ముగింపునిచ్చారు.

నేటి ఆధునిక యువతుల జీవన రీతిని సంప్రదాయ సామాన్యుల ఊహకందని ఎన్నిక! అంతుబట్టని ప్రహేళిక అంటూ.. వంటరిగా జీవితం గడపాలన్న యువతుల సంఖ్య పెరిగిపోతున్న సందర్భాన్ని పురస్కరించుకుని "సింగిల్ ఉమన్" పేరుతో శాంతిశ్రీ బెనర్జీగారు రాసిన కవిత ఆద్యంతం ఆసక్తికరంగా మలచబడింది.

'అనాది కాలపు చూపులు'' కవితలో కవయిత్రి రెహానాగారు రాసిన ప్రతి పదం వాస్తవానికి అద్దం పట్టే విధంగా ఉంది.

పగుళ్ళుదేరిన దేహంపై
చినుకు విత్తె మొలకెత్తుతుందనీ..
కాళ్ళే వేరులై భూపొరల్లోకి
చొచ్చుకుపోతాయనీ
అనాది కాలంగా ఆమె ఎదురు
చూస్తోందని పేర్కొన్నారు.

కాత్యాయనీ విద్మహేగారు **"భగవంతుడి మీద పగలో"** శీర్షికతో రాసిన కవితలో.. నిరంకుశంగా మహిళ ఊహలకు, కలలకు కళ్లెం వేయడాన్ని కలాన్ని గళాన్ని బందీ చేసిన వైనాన్ని ఎత్తి చూపారు.

ఇరాన్‌లో ఇజబ్ సంఘటన గురించి పోరాడుతున్న మహిళలకు మద్దతుగా కవయిత్రి వైష్ణవశ్రీగారు **"మెహ్సా మెహ్సా ఓ మెహ్సా!"** కవితను రాశారు. దారి చూపే నక్షత్ర ద్వీపానివి నువ్వు.. పీడన వేర్లని పెకిలిస్తున్న పదునైన పద్యానివి అంటూ ప్రశంసిం చారు.

'కనబడకుండానే కాటేస్తుంది'' పేరుతో తిరునగరి దేవకీదేవిగారు రాసిన కవితను ఎత్తుకున్న తీరు బాగుంది.

మెచ్చుకోళ్ళ మత్తడిలో ఎంత ఉ
త్సాహమో
ఇన్నాళ్లుగా ఏంటో సంబరపడి
పోతూ
ఆడతనానికి మరింత పదును
పెట్టానంటూ ప్రారంభించారు.

నేనిప్పుడు నా మనో దేహాల
బూజుల్ని
దులుపరించుకుని మనిషిని
కావాలి
కవినై గాయకినై శిల్పినై కొత్తగా
నవజాత శిశువులా ఆవిష్కృతం
కావాలంటూ ఆకాంక్షిస్తూ అనిశెట్టి రజితగారు "అంతర్గానం" కవితను తీర్చిదిద్దారు.

ఆదిపత్య, బానిస సంబంధాల
నడుమ
నా ఆడతానిన్న వెంటాడిన
వేటాడిన దృశ్యాలను మరవడానికి
నన్ను నేను సిద్ధం చేసుకుంటు
న్నానంటూ వి. శాంతి ప్రబోధగారు తమ కవితలో పేర్కొన్నారు.

కులం పేరుతో దూషిస్తే
మతం పేరుతో నిందిస్తే..
నేరమైనప్పుడు
ఒక జాతి గౌరవాన్ని అవమానిస్తే
ఎందుకు నేరం కాదో నా దేశాన?
అంటూ నాంపల్లి సుజాతగారు తమ కవితలో ప్రశ్నించారు.

కవయిత్రి మందరపు హైమవతి గారు "ఇస్త్రీ అమ్మాయి" శీర్షికతో రాసిన కవితలో రాత్రి నక్షత్రాలు నవ్వగానే.. తోలు బొమ్మలాటలో తెరమీద కదిలే నీడల్లా.. ఒక్కొక్కరు వెళ్లిపోగానే.. గంటకొట్టాక పిల్లలు లేని బడిలా.. బంధువులంతా తరలి పోయిన పెళ్లి పందిరిలా ఒంటరిగా ఇస్త్రీ అమ్మాయి అంటూ చక్కని ఉపమానాలను ప్రయోగించారు.

మృగస్వరం/ ఊపిరులూదిన ఉ
గ్రశ్వాస/ ఆరని జలపాతంలా/
ఊటల మేటలు వేసిందంటూ వి. త్రివేణిగారు తమ కవిత ద్వారా పసిరెక్కల ఆక్రందనను వినిపించారు.

డి.ఎల్. సుహాసినిగారు "పునః సృష్టి" శీర్షికతో రాసిన కవితలో మృగం- మృగాడిగా తిరోగమనం చెందుతోంటే మొదలంటూ సరికి పునఃసృష్టి ప్రారంభిచాల్సిందేనంటూ పిలుపునిచ్చారు.

మౌనం దూరమై/ చలనం
మొదలై/ ధ్యేయం స్పష్టమై/ కవిత్వం
చైతన్యమై పరుగులిడింది అంటూ కావూరి శారదగారు తమ "దారి దీపం" కవితలో ఆవిష్కరించిన తీరు బాగుంది.

ఉబికిన భావుకతతో.. కవితలు రాసు కుంటూ చల్లని వెన్నెల రాత్రులలో/ గజల్ గానాలాపనలో స్నేహ కరచాలనం చేస్తానంటూ "నేను నేను గా".. కవితలో అమరజ్యోతిగారు ప్రకటించిన భావాలు చక్కగా ఒదిగిపోయాయి.

వేసే ప్రతి అడుగు పరుగు
పందెంలా
చేసే ప్రతి పని యుద్ధంలా
గడవని కాలం శాపంలా
గాయని లేని రక్తం
ఎన్నో రకాల గాయం చేస్తుంటే
నవ్వుతూ జీవితాన్ని అందమైన
గేయంలా
మార్చుకోవడానికి ప్రయత్నం
చేసే ఓ స్త్రీ 'నీకిదే వందనం' అంటూ పి. మాలతిలతగారు రాసిన తీరు బాగుంది.

బి. అంజనీదేవిగారు "భరోసాల వుదాం" కవిత ద్వారా లోలోపల రగలకుండా బయటపడి ఘోషిద్దాం ప్రశ్నిద్దాం.. ఎదురిద్దాం అంటూ పిలుపునిచ్చారు.

ఎస్. నీళాదేవిగారు "జీవన విధ్వంసం" కవితలో దేశానికి పట్టుకొమ్మలైన పల్లెలు పట్టు తప్పటం పట్ల తమ ఆవేదనను ప్రకటించారు.

ఇంకా ఆర్. శశికళ, విదగ్ధ, కొమర్రాజు రామలక్ష్మి, అన్వేషి, కనీజ్ ఫాతిమా, తుమ్మెర రాధిక, పి. రాజ్యలక్ష్మి, పురిమళ్ల సునంద, కొలిపాక శోభారాణి, ఎం. అనితా చరణ్, ఆకునూరి విద్యాదేవి, బండారి సుజాతగారలు రాసిన కవితలఱు ఈ గ్రంథానికి పుష్టిని కూర్చాయి. నారాయణ వేణుగారు వేసిన ముఖ చిత్రం పుస్తకానికి శోభను కూర్చింది.

మహిళలను చైతన్యపరిచే దిశలో 'ప్రరవే' చేస్తున్న కృషిని అభినందిద్దాం. మున్ముందు మరిన్ని మంచి రచనలు రావాలని ఆకాంక్షిద్దాం.

ప్రతులకు:
ప్రరవే సభ్యులను సంప్రదించవచ్చు.



- దాస్యం సేనాధిపతి
సెల్: 94405 25544

పుస్తక సమీక్షలు

కౌమార ప్రాయపు బాలలు మెచ్చె నవల

'బాలవర్ధన్' ఈతరం పిల్లలకు ఉద్దేశించబడిన ఆధునిక కాల్పనిక నవల. "క్రొత్త పాతల మేలు కలయిక క్రొమ్మెరుంగులు చిమ్మగా'' అన్నట్లు, ఇందులో మాయలు మంత్రాలు లేకున్నా, మాయమవటాలు, ఏవేవో సాధనలతో పాతాళం లోకి శర వేగంతో వెళ్లటాలు, కొండ చిలువలు, గండభేరుండ పక్షులు తారస పడతాయి. బాల నాగమ్మ కథలోని మాయల ఫకీరు ఉండడు. కాని మాంత్రికుడులాంటి 'మాయ' అనే కృత్రిమ మేధగల సాధనాలు ఉంటాయి. పల్నాటిచరిత్రలోని బాలచంద్రుడి లాంటి ధైర్య సాహసాలు చూపగలిగే బాలవరన్ అనే సాహసి బాలుడుంటాడు. బొంగరాల ఆటబదులు బాలు, బ్యాటు ఉంటుంది. ఆక్షేపించి బాలుడిలోని శౌర్యాన్ని మేలు కొల్పగల పేదరాసి పెద్దమ్మ ఉంటుంది. ఇంగ్లీషు రచయిత్రి జె.కె.రౌలింగ్ బాల కథానాయకుడు హారిపోటర్ లా ఈ నవలలోని బాలవర్ధన్ ధైర్యసాహసాలు అద్వితీయం. నిరూపమానం. నవల చదువుతూంటే ఒక్కోచోట జూల్స్‌వెర్న్ రాసిన 'ద జర్నీ టుది సెంటర్ ఆఫ్ ది ఎర్త్' పుస్తకం గుర్తుకు వస్తుంది. అయితే ఇన్ని పోలికలు స్వామ్యాలు ఉన్నా, ఎక్కడా నేల విడిచి సాము చేసినట్లుగా పాఠకులకు తోచదు. కౌమార ప్రాయపు పిల్లలను ఉద్దేశించి వ్రాయబడింది ఈనవల అని రచయిత చెప్పేదాకా అలా అనిపించదు. పిల్లలూ పెద్దలూ సమంగా 'ఎంజాయ్' చేస్తారు.

ఇన్ని ప్రత్యేకతలకు మూలమైన బాలవర్ధన్ నవల ఇంతటి ప్రాభవాన్ని పొందగలగటానికి కారణం ఈ నవలా రచయిత డా॥ వి.ఆర్.శర్మ గారి కలం నైపుణ్యం గతంలోంచి వర్తమానానికి వర్తమానం నుంచి రేపటి కృత్రిమ మేధ (Artifical Intelligence) కు మనల్ని పరుగులు పెట్టించినా, ఎక్కడా 'అతుకులు' అనిపించకుండా శర్మగారు మనల్ని నడిపిస్తారు.

బాలవర్ధన్ అనే బాలుడు తోటివారితో క్రికెట్ ఆడుతోంటే బాల్ ఒక ఆడమనిషికి తగులుతుంది. ఆమె కోపోద్రిక్తురాలై 'పుట్టంగనే అయ్యను అమ్మను మింగేసి నోడివి' అని తిడుతుంది. అంతవరకు నాగరత్న దంపతులనే అమ్మానాన్నలను కుంటోన్న బాలవర్ధన్‌కు నాగరత్న, బాలవర్ధన్ అమ్మా నాన్నలు నాగమణి కార్యవర్ధన్‌లు అని, చెబుతుంది. నాగమణిని ఎవరో అపరిచితుడు పోస్టుమేన్‌గా వచ్చి మాయం చేసాడని, ఆమెను వెదుకుతూ వెళ్ళిన కార్యవర్ధన్ ఏమయ్యాడో తెలియదని పిన్ని- నానగరత్న వివరిస్తుంది.

ఆది నుండి దైర్యసాహసాలు కలవాడైన బాలవర్ధన్ తలిదండ్రులు ఆదిలాబాద్ అడవుల్లో మధ్యప్రదేశ్ సరిహద్దుల్లోని పాతాళ్ కోట్ లోయ ప్రాంతాల్లో మాయమయి ఉండొచ్చునన్న ఆధారంతో అక్కడికి వెళుతాడు. గిరి అనే ఆదివాసి బాలుడి సాయంతో 'మాయ' అనే గ్రహాంతర వాసిస్థావరానికి చేరి అక్కడ ప్రయోగాలకు వాడబడుతోన్న తన తలిదండ్రుల్ని గిరి కుటుంబ సభ్యుల్ని, మరికొంత మందిని మాయ' కబంధ హస్తాల నుండి బయటకు తేవటంతో నవల ముగుస్తుంది.

కరోనా సమయంలో 'నేటినిజం' పత్రికలో సీరియల్‌గా వచ్చిన నవలకు పుస్తక రూపం ఈ నవల. డా॥ వి.ఆర్.శర్మగారు 'పిల్లల లోకం' అనే సంస్థకు అధ్యక్షులు. బాలలకేమి అవసరమో క్షుణ్ణంగా తెలిసిన వారవటం వలన నవలను ఆద్యంతమూ ఆసక్తితో చదివేలా రచించారు. పాఠకులను రెండవ సగం ఒక 'ఫాంటసీ' ప్రపంచానికి తీసుకు వెళుతుంది. గ్రహాంతర వాసులు, వారి పరిశోధనలు, కృత్రిమ మేధ, ఆ గ్రహాల నుండే, రిమోట్ కంట్రోల్ ద్వారా భూమి మీద తమ వారికి ఆదేశాలివ్వటం వగైరాలు- కౌమార దశలోని పిల్లలను క్రొత్త లోకాలకు తీసుకు వెళుతుంది. బాల సాహిత్యంలో ఒక మంచి పుస్తకాన్ని అందిస్తున్నందుకు డా॥ వి.ఆర్.శర్మ అభినందనీయులు.

ప్రతులకు: మంచి పుస్తకం
12-13-439, స్ట్రీట్‌నెం.1
తార్నాక,
సికింద్రాబాద్-500 017
సెల్: 94917 46614

- కూర చిదంబరం
సెల్:8639338675

సజీవ తెలంగాణంల రాశిన బాలల కథలు-డా॥ పత్తిపాక మోహన్



తెలంగాణ ప్రజల జీవభాష లో, డా॥పత్తి పాక మోహన్ తెలంగాణ బాలల రచయితల సంఘం, కృషిలో భాగంగా, తెలంగాణ భాషా కతల బతుకమ్మ పేర్పుడు మొదలువెట్టి యాడాదైన సందర్భం లో 'మాయల చిప్ప' ఇంకొన్ని అక్కడిక్కడి కతలు తాను చదివినవి, విన్నవి మల్ల తిరుగరాశారు. కవి,రచయిత, విమర్శకుడు, బాల సాహితీవేత్తగా ఎన్నో పురస్కారాలు, ప్రశంసలు పొందుతున్న డా॥ మోహన్, ఈ ప్రయత్నం విజయవంతమై ప్రశంసనీయం అయింది. తెలుగు సాహిత్యంలో ప్రాంతీయ పలుకుబడి ఎంతగా ప్రాధాన్యం, ప్రాచుర్యం పొందితే, భాష అంతగా పటిష్టమై సజీవమై ప్రాణం పోసుకుంటుంది. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఎందరో రచయితలు ఆ దిశలో, దృష్టి కేంద్రీకరించడం అభినందనీయం. 'ఒక్క మాటుల్ల..' తొలిపుటలో డా॥ మోహన్, ఈ జానపద కతల రాసుడెనుక వున్న కతను వివరించారు. యివి రాసుటానికి మోకా యిచ్చిన సారులకు, సిరిసిల్ల మట్టికి దండాలు, శరణులు సమర్పించారు. గోపాలకృష్ణ సారు. ఈ చిన్న పుస్తకానికి సజీవంతో తొణికిసలాడే అద్భుతమైన బొమ్మలు దించారు. **సాపలకూర, తెలివైనోడు, మాయల చిప్ప, తెలివైనపెండ్లాం, లెక్క** వంటి తెలుగు కతలతో పాటు అమెరికా మూలవాసుల కతగా కుందేలు తెలివి కూడా చోటు చేసుకుంది. అన్నీ బాలలకు ఆసక్తికరంగా, ఆలోచనలు కల్గించే మంచి కాలక్షేపంగా ఆకట్టుకుంటున్నాయి. కతలలోని సందర్భానుసారంగా సంఘటనలను బొమ్మల ద్వారా తెలియ చెప్పటంలో రచయిత, కళాకారుడు కృతకృత్యత సాధించారు. ప్రతీకతలోనూ చమత్కృతితో నీతి, అమాయకత్వం, హాస్యం పిల్లలకు తేలికగా అర్థమయ్యేటట్టుగా తీర్చిదిద్ది కతలు నడిపించారు. డా॥పత్తి పాక మోహన్ అభినందనీయులు.

ప్రతులకు: గరిపెల్లి అశోక్
404, వివిఎల్ఆర్ రెసిడెన్సీ
శ్రీనివాసనగర్
సిద్దిపేట-502 103.
సెల్:98496 49101

-జయసూర్య
సెల్:9014948336

"మీ తరుపున ఎవరో రారు"

మిమ్మల్ని మీరే
మరిచిపోతున్నారు
మీకుమీరే అధ్ధిర పడుతున్నారు
మీకుమీరే తక్కువ
అంచనా వేసుకుంటున్నారు.

యుక్తి ఉంది..శక్తి ఉంది
ఓర్పు ఉంది..నేర్పు ఉంది
ఇంతకన్నా బలగం ఉంటుందా?
దండు కట్టే గుండె ఉంది..
పరుగుపెట్టే మనసు ఉంది..
కట్టిపడేసే చేతులు ఉన్నాయి..
ఎగిరి తన్నే కాళ్లు ఉన్నాయి..
కనిపెట్టే కళ్ళు ఉన్నాయి..
గర్జించే గళం ఉంది..
ఇంతకన్నా సైన్యము ఉండునా?
అనుకున్నది దక్కకుండునా.

మీకు మీరే ఆత్మస్థైర్యాన్ని
కట్టి పడేయొద్దు!!...
పౌరుషాన్ని లేవనెత్తే నెత్తురుంది..
కసి ఉంది..పసఉంది..పట్టూ ఉంది..
ఇష్టపడి కష్టపడి సాధించే తెగువ ఉంది
అన్ని దళాలు మీలోనే ఉన్నాయి..
ఇక దళారులను పట్టుకోండి!!..
అవినీతిని అంతం చేయండి!!..
లంచమడిగి వంచించే
వాళ్లకు దడ పుట్టించండి!!...

తంత్రాలంటూ మంత్రాలంటూ
మోసం చేసి మీసం దువ్వే
ఆ ఘనుడెవరో చూడండి!!...
దేహశుద్ధి చేయండి
దేవుడు గుర్తుకు వచ్చేదాక!!...

అవధులు లేని ఆత్మీయతతో
అడుగులు వేయండి..
అడుగడుగునా అగుపించే
అన్యాయాన్ని తరుమండి...
అంతామీరే..
మీలోనే అందరూ ఉన్నారు
సాహసమే మీ ఊపిరిగా సాగండి..
ఈనాడే సరికొత్త బలంగా నడవండి..
మీరున్నది ఒకే బాటలో ఒకే మాటతో
నిత్యం మీకు మీరే ప్రేరణ స్ఫూర్తి
నడిచే దారిలో కవాతు చేస్తూ కదలండి
యుద్ధనినాదపు యువశక్తితో
ముందుకు అడుగువేయండి..

మీకు మీరే భుజం కలిపి కదలండి..
అలలు తీరంచేరేవరకు
ఆగకూడదు పోరాటం...
అనుకున్నదే సాధించేవరకు
ఆగకూడదు మీ ఆరాటం...
ఆలోచనలు ఆవేశంగా
తడబడని అడుగులతో
ముడిపడని అపజయాలతో..
విజయమే తొలిమెట్టుగా
చైతన్యంతో సైన్యమై సాగండి!!...

- బొబ్బిలి జోసెఫ్
సెల్: 9989261991

మానవా..మనవా..!

పర్యావరణ ప్రకోపం
జీవావరణానికి శాపమే
ప్రకృతి హరితవస్త్రాపహరణం
విపత్తుల విజృంభనకు ఊతమే!

ప్రకృతి సహజత్వాన్ని దోచడం
తన బొంద తానే తవ్వుకోవడమే
గాలికి గరళ గత్తర పుట్టించడం
ఊపిరి అందక చావును వెదకడమే!

మట్టి మర్యాద మంటగడపడం
తుది శ్వాసకు ఘంటారావమే
నీటి నియతిని నీరు కార్చడం
గొంతెండి జల సమాధి కావడమే!

అటవీ సంపద హరించడం
జనావాసాల్లో మృగాలు తిరగడమే
జలంతో ప్లాస్టిక్ భూత స్నేహం
మిలియన్ జీవులు అంతరించడమే !

నిర్దాక్షిణ్యంగా చెట్లు నరకడం
కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే
దట్టమైన కార్బన్ పొగలు వదలడం
బతుకులు బుగ్గిపాలు చేసుకోవడమే !

అందుకే నవ్య 'మానవా'...
పర్యావరణ విచ్ఛిన్నాన్ని మానరా..
ప్రకృతి మాతకు హరిత వస్త్రాలు కట్టరా..
తరగని ఇంధనాలకు
పట్టాభిషేకం చేయరా..
కాలుష్య కోరల వ్యతిరేక ఉద్యమాలే !

భూదేవి ఊపిరితిత్తులేగా అడవులు
అమృత ఆయువేగా ప్రాణ గాలులు
అన్న వితరణశీలురేగా
నేల తల్లి పొరలు
జల స్వచ్ఛతలేగా
ఆరోగ్య సౌభాగ్యాలే !

ప్రకృతిమాతతో శాంతి ఒప్పందాలు
పర్యావరణహిత నవ్య నర కదలికలు
జీవావరణ రక్షణకే మానవ హారాలు
మహావిపత్తులకే
పలకాలి మంగళాలు !

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

నానీలు

ముళ్ళ చెట్టు గుబుర్లో
తేనెతుట్టె పట్టింది
ఐనా తీపి తగ్గదు
కొంచెమైనా.

తల తిరిగి ఒరిగింది
ప్రొద్దు తిరుగుడు పువ్వు
సూర్యుడు
అస్తమించాడని!

ప్రశ్నించటం ఉండదు
పరీక్షించటం ఉండదు
అదే
మూఢ నమ్మకం.

నమ్మకం
మతాన్ని పోషిస్తుంది
ప్రశ్నించటం
మనిషిని తీర్చిదిద్దుతుంది.

ఇష్టానికి
అయిష్టానికి తేడా
ఒకే అక్షరం-కాదు
అదే జీవితమంటే!

మత వాదానికి
దేవుడు కావాలి
మానవ వాదానికి
మనిషి కావాలి.

"ప్రేమ"
మహాశక్తివంతమైనది
బ్రతికిస్తుంది
చంపుతుంది.

మేఘాల ఒడిగ
ఊయల ఊగుతోంది
అందాల
చందమామ.

మృగశిర
మనసారా పలికింది
పుడమితల్లి
తనువంతా పులకించింది.

వ్యవస్థ మార్పుకోసం
కోట్ల కంఠాలు
కలవాలి
తిరుగుబాటు మంటలుగా.

-అంబటి నారాయణ
9849326801

మారిన వైనం కథ

అవంతిక ఆలోచిస్తుంది . తాను ఆనాడు మారడానికి ఎంత మధన పడిపోయింది గుర్తుకువచ్చి . అవసరం, సమయం , ఆరోగ్యం తనను మార్చింది. తనకు ఎంత ఇబ్బంది ఉన్న తన అన్నీ పనులు చకచకా చేసుకొని మాత్రమే నిద్రకు ఉపక్రమించేది . అప్పుడు మాత్రమే ప్రశాంతంగా నిద్ర పోగలిగేది. ఇంటి పని , పిల్లలపని, తన టీచర్ ఉద్యోగం అన్నీ ఏక కాలం లో ప్రణాళికతో సంభాళించుకోగలిగింది . అది ఫిబ్రవరి మాసం , తన 40 వ ఏటా తనకు పిరియాడ్స్ సమస్య చాలా బాధించింది. అంతకు ముందు ఓ రెండేళ్ళ నుండి సమస్య మొదలయింది. కాని ఇప్పుడు తీవ్రతరం మై నిలదొక్కుకోవటం అసాధ్యం అయ్యింది. డాక్టర్ సలహాతో హిస్టరెక్టమి చేయాలని తెలుసుకొంది . అన్నీ పరీక్షలు చేసి ఆపరేషన్ తప్పదు అని డాక్టర్ గారు తేల్చేసారు. తన జాబ్ షెడ్యూల్ చూసుకొని పిల్లల ఆన్యువల్ పరీక్షలు, పేపర్స్ కరెక్షన్, రిసల్ట్ డిక్లేరేషన్ , అయ్యాకే సర్జరీ కి ప్లాన్ చేసుకోవాలని నిర్ణయించుకొంది . ఒక నెలకు మందులు రాశారు డాక్టర్ గారు , కానీ వాడినా ఏం లాభం లేకపోయింది.

మార్చి లో పరీక్షలు అయ్యాయి. ఏప్రిల్ 23 నుండి సెలవులు ఇచ్చారు . మళ్ళీ డాక్టర్ దగ్గరి కెళ్తే కంప్లీట్ సర్జరీ ప్రొఫైల్ టెస్ట్స్ చేయాలని అన్నీ చేసి , రెండు రోజుల్లో సర్జరీకి డేట్ ఫిక్స్ చేశారు. తాను అప్పుడు చీరలో ఉంది. డాక్టర్ అన్నారు అమ్మా నీవు ఒక నాలుగు నైటీలు తెచ్చుకోవాలి, ఆపరేషన్ తర్వాత చీరలు కట్టలేవు . కుట్లు మానేవరకు చీర కట్టటం కుదరదు అని చెప్పింది. కానీ అవంతిక అంతా వరకు నైటీ వాడలేదు. చెప్పింది కూడా , అలవాటు లేదు డాక్టర్ అని, డాక్టర్ అన్నారు కదా! ఇక్కడ నీవు ఆలోచించాల్సింది అలవాటు గురించి కాదు అవసరం గురించి , లేకుంటే ఆపరేషన్ తర్వాత నీకు కష్టమవుతుంది అని.

ఇక తప్పనిసరి పరిస్థితుల్లో నైటీలు కొన్నది. సర్జరీ అయ్యింది. నైటీలు వాడటం మొదలయ్యింది. కుట్లు త్వరగానే మానిపోయాయి . సెలవులు పూర్తయే వరకు తాను కొద్దిగ సత్తువ పొందింది. స్కూల్ ప్రారంభం నాటికి ఆరోగ్యం కొంత కుదు టపడింది . అలా మొదలయిన అవసరం, అలవాటుగా మరియు సౌకర్యంగా మారింది.

కొంత కాలం బాగానే గడిచింది. మెల్లగా కుడి చేతి భుజం నొప్పి ప్రారంభం అయ్యింది. ఎంతలా అంటే కనీసం చేయి పైకి లేపలేనంతగా! శరమామూలే నరాల , ఎముకల డాక్టర్లు పరీక్షలలో తేల్చి చెప్పింది ఎంటంటే ఇది ఫ్రొజెన్ షోల్డర్ పెయిన్ అని , ఇక తన దిన చర్యలో చాలా మార్పు వచ్చింది . ఇంటి పనులు చేసుకోవటం చాలా కష్టం అయ్యింది . టైమ్ కు స్కూల్ కెళ్లటం ఒక సమస్య అయ్యింది. చీర కట్టుకోవటం ఒక గగనం అయ్యింది. చీర కట్టటం నొప్పితో అరగంట సమయం కన్న ఎక్కువయిన సరిగ్గా కుదిరేది కాదు. హ్యాండ్ బాగ్ భుజానికి వేసుకుంటే నొప్పి బాధించేది. దువ్వెనతో దువ్వుకోవటం , జడ వేసుకోవటం అస్సలు సాధ్యం అయ్యేదికాదు . ఇది చెప్పటం కన్న బాధ అనుభవిస్తేనే కాని తెలియదు . అది చాలా దన్నట్టు రిస్ట్ పెయిన్ (కార్పల్ టన్నెల్ సిండ్రోమ్) బాధించింది. ఇక గ్లాసుతో నీళ్ళు తాగాలన్నా చాలా ఇబ్బంది అయ్యేది. హూక్స్ పెట్టటం, ఇంటికి తాళం వేయటం, గిన్నెలు కడగటం , చపాతీ ఒత్తటం లాంటివి బాగా ఇబ్బంది పెట్టేవి. ఏ చిన్న పని అయిన బట్టలు మడత పెట్టటం , దులపటం ఏది సాధ్యమయ్యేది కాదు. నొప్పి నొప్పి బాధించి చంపేది.

చాక్ పీస్ తో బోర్డు పై రాయలేక పోయేది. ఆమె భర్త సలహా మేరకు శెల్వార్ కమీజ్ లోకి మారింది . ఈ మార్పు తానున్న పరిస్థితికి కొంచెం నయంగా ఉండేది. భుజం, మణికట్టు నొప్పికి ట్రీట్మెంట్ , ఫిజియోథెరపీ లతో ఆరు నెలల బాధ అనంతరం కొంచెం కొంచెంగా కుదుట పడింది. ఇంతలా ఆహార్యం మార్చటానికి తన అవసరం, ఆరో గ్యం, కారణం మయ్యింది. ఈ మార్పు తనకు చాలా అవసరం కూడా అయ్యింది . కానీ మారటానికి ఎంతగా మధన పడింది . అప్పుడప్పుడు గుర్తుకువస్తూనే వుంటుంది . ఏదైనా మార్పు మంచి కోసం , అవసరం కోసం, ఆరోగ్యం కోసం అనివార్యమయితే దాన్ని సంశయించక స్వాగతించాల్సిందేనని , దానిని అలవాటు చేసుకోవలసిందేనని అవంతిక తెలుసుకొంది .

-సంధ్య సుత్రావె,
9177615967

మాటే అమృతం

మాటే అమృతం
మాటే శాశ్వతం
మాటే శరణం
మాటే మరణం.
మాటే భోగం
మాటే భాగ్యం
మాటే కీర్తి
మాటే స్ఫూర్తి
మాటే ప్రాణం
మాటే జ్ఞానం
మాటే మంత్రం
మాటే తంత్రం.
మాటే బంగారం
మాటే సింగారం
మాటే వెటకారం
మాటే మమకారం
మాటే అహంకారం.
మాటే అనుమానం
మాటే అభిమానం.
మాటవలన మనసు కరుగు
మాటవలన మనసు విరుగు
మాట వలన చెమ్మ గలుగు.
మాట వలన దిమ్మ తిరుగు
మాటకు ముందు ఆలోచించు
మాట ఇచ్చాక ఆచరించు.
మాటే రాచబాట
మాటే ముళ్లబాట.
మాటే ప్రణయం
మాటే ప్రళయం
మాటే సరసం
మాటే విరసం.
కొన్నిసార్లు
మౌనం కన్నా మాటే మేలు
అన్నిసార్లు
మాటకన్నా మౌనం మేలు.
మాటే మిత్రుడు
మాటే శత్రువు.
మాటవలన బ్రతుకే మారు
మాటవలన ప్రగతే మారు
మాటవలన జగతే నిల్చు
మాటవలన జాగృతే కల్గు.
ఇది వేదం చెప్పిన నీతి
మరి వాదన లేని ఖ్యాతి
మాటలు పొదుపుగా వాడుకో
మాటలు అదుపులో ఉంచుకో
అప్పుడు జీవితమే వసంతం
ఎప్పుడూ వసంతమే జీవితం

-రాఘవ మాస్టారు
కేదారి
97414 07099

చెట్టుకైతే

మనిషి కన్న శివుడెందుకు గొప్పవాడు?
మనిషికి రెండు కళ్ళు
శివునికి మూడు కళ్ళు
మనిషికన్న శివునికన్న చెట్టెందుకు గొప్పది?
మనిషికి శివునికి రెండు కాళ్ళు
చెట్టుకైతే ఒకటే కాలు

- కోటం చంద్రశేఖర్
9492043348

మణిపూర్ వ్యధ

కన్నీటి చుక్కలు కావమ్మా
అవి రక్తపు బొట్లు....
మానవ మృగాలు రక్కిన
రంపపు జాడలు....!

ఊరేగింపు అంటే పెళ్లి వల్లకి
కాదమ్మా....
దేశద్రోహులు నలిపిన దేహాలు..
కమిలిన.. కుమిలిన.. కదిలిన
కురుల చిద్రాలు....!

భారత మాత అంటున్నారు..
బందుకులవుతున్నారు.....
బరిసెలు దింపుతున్నారు..
ఈ ప్రేమ పురుగుల ఆటేందమ్మా..,
తేనే పూసిన కత్తిలా...?

అమ్మలు గన్న అమ్మ ఆహార్యాన్ని
ఆటబొమ్మాల్లా ఆడుకుంటూ
ఆకృత్యాలు చేస్తుంటే...
అందలమెక్కినా...అందమేధమ్మా...?

మనువాదపు సంకెళ్లలోనే
నీ వ్యధ తిరగాడుతూ..
తొనికిసలాడుతుందే తప్ప..
తరుణిలా తలుకు బెలుకు లేవి

ఘనంగా జరిగిన విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవం

మదిగదిలోంచి ఆవిష్కృతమయ్యేదే గజల్ అని గజల్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విశ్వపుత్రిక ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవం, జాతీయ గజల్ సాహిత్య పురస్కార సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు ప్రేమ హృదయంతో గజల్ రాయగలిగితే అందరి మనసులను రంజింపచేయవచ్చని, గజల్ గానం చేయడం కూడా ఒక కళ అని అన్నారు. నేర్చుకోకుండా, మూలాలు తెలుసుకోకుండా గజల్ గానం చేయడం సరికాదని సూచించారు.

సభాధ్యక్షులు విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ కార్యదర్శి డా॥ బిక్కికృష్ణ మాట్లాడుతు సాహిత్యాన్ని పరిరక్షించడమే తమ కర్తవ్యంగా కృషి చేస్తు గజల్ ప్రక్రియను జీవింపచేస్తు గజల్ కవులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మొదట సంస్థ అధ్యక్షురాలు డా॥పి. విజయలక్ష్మి పండిట్ మాట్లాడుతు గజల్‌కు ప్రాముఖ్యతను ఇస్తు గజల్ రాసేవారికి మెలుకువలు తెలుపుతు, గజల్ గానం చేయడంలో తర్ఫీదునిస్తు గజల్ కవులకు పురస్కారాలు ప్రదానం చేయడంలాంటి కార్యక్రమాలను గత రెండేళ్ళుగా కృషి చేస్తున్నామని తెలిపారు.

తృతీయ వార్షికోత్సవం సందర్భంగా పలువురికి పురస్కారాలు ప్రదానం చేయడం తమకెంతో ఆనందంగా వుందని, సభకు విచ్చేసి విజయవంతం చేయడమేగాక, తమ తమ అమూల్య సలహాలను ఇచ్చిన అతితుందరికి ధన్యవాదాలు తెలిపారు.

ఉల్లిపాయలా ఎన్నిపొరలు వుంటాయో సాహిత్యంలో కూడా పలు ప్రక్రియలున్నాయని అందులో గజల్ ప్రక్రియ ఒకటని తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డా॥ నాళేశ్వరం శంకరం అన్నారు.

గజల్ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న డా॥పి. విజయలక్ష్మి పండిట్, బిక్కి కృష్ణ, బైస దేవదాసు, జెల్లి విద్యాధరరావు, రామసత్యనారాయణ.

ప్రేమతత్వంతో గల గజలను ఆధునిక సాహిత్యంవైపు డా॥సినారె మల్లించారని, సినారె రాసి గానం చేసిన గజళ్ళు వింటే మనసు ఉప్పొంగిపోతుందని అన్నారు.

సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలు వచ్చాయని డా॥గోపి సృష్టించిన నానీ ప్రక్రియ పాతికేళ్ళుగా కొనసాగుతూనే వుందని వెనుకబడుతున్న గజల్ ప్రక్రియను కాపాడడానికి, గజల్ రాస్తున్న కవులను ప్రోత్సహించడానికి ఓ సంస్థనే ఏర్పాటు చేసి కృషి చేయడం గొప్ప విషయమని విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ అధ్యక్షులు డా॥ విజయలక్ష్మి పండిట్‌ను, కార్యదర్శి డా॥బిక్కికృష్ణను బైస దేవదాసు అభినందించారు.

సభలో కవి డా॥ జెల్లి విద్యాధర్‌రావు, సినీ నిర్మాత రామసత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. శ్రీమతి జ్యోతిర్మయి మల్ల గానం చేసిన గజల్ అందర్ని ఆకట్టుకుంది.

విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా సూరా రం శంకర్, కాసోజు లక్ష్మీనారాయణ, డా॥ సుబ్రహ్మణ్యశర్మ, డా॥ డి.ఎన్.వి. రామశర్మ, ఎన్వీ రఘువీర్ ప్రతాప్‌లకు జాతీయ గజల్ సాహిత్య పురస్కారాలను ప్రదానం చేశారు. ఉత్తమ గజల్ పుస్తకాల ఎంపికలో డా॥వడ్డేపల్లి కృష్ణ, విజగోలి, స్వప్నకృష్ణ, జె. సింహాచలం, ఉత్తమ గజల్ కవులు శాంతికృష్ణ, సోంపాక సీత, రాజశేఖరుని శ్రీ శివలక్ష్మి, బూర దేవానందం, సరికొండ నరసింహ రాజు, ఉత్తమగజల్ గాయకులు తలారి ఆనంద్, గజల్‌వాసుదేవ, లక్ష్మీభవాని, శ్రీమతి రుక్మిణి, టి. రవీంద్రబాబు, గాయత్రి లకు పురస్కారాలు ప్రదానం చేశారు.

పురస్కారాలు అందుకుంటున్న సూరారం శంకరం, కాసోజు లక్ష్మీనారాయణ, డా॥సుబ్రహ్మణ్య శర్మ, డా॥డి.వి.యన్. రామశర్మ, ఎన్వీ రఘువీర్ ప్రతాప్,

డా॥వడ్డేపల్లి కృష్ణకు పురస్కారం ప్రదానం చేస్తున్న గజల్ శ్రీనివాస్, విజయలక్ష్మిపండిట్, బిక్కి కృష్ణ

డా॥పి. విజయలక్ష్మి పండిట్‌ను సత్కరిస్తున్న గజల్ శ్రీనివాస్, బిక్కి కృష్ణ.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 938వ రోజు 'చేతికందిన చందమామ' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు. 'చేతికందిన చందమామ' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా...

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
ఏకాంశ కవిత్వం నిర్వహణ:
-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

వ్యాకరణ పాఠాలకు కొత్త భాష్యాల తరుణం

నెలరాజా! వెన్నెల రాజా!
పిల్లల కడుపు నింపేందుకు
అమ్మలకు నువ్వో తాయిలం
బువ్వ తింటే
ఏవో ఇస్తావని ఆశలు
గోగు పూలో బంతి పూలో
తెస్తావని ఏళ్లకేళ్లు నిరీక్షణ.
ఇన్నేళ్లూ వేచి చూసి
నీ దగ్గరికే వచ్చేశాం
నీ రహస్యాలను ఇక పసిగడతాం
బామ్మల కథలు వినీ వినీ
నీలోనూ
బామ్మ ఉందనుకున్నాం
ఏదో చెట్టో కుందేలో
నీలో అంతర్భాగమనుకున్నాం
భామల కథలు విన్నాక
అందానికి నిర్వచనం
నువ్వే అనుకున్నాం
భావుకతకు ప్రేరేపణ
నువ్వేనని భావించాం
అదంతా పాత కథ.
విక్రముడి విజయంతో
కాలరెగరేస్తున్నాం
మచ్చల కథాకమామిషా
అన్వేషిస్తాం
"నెలరాజ నీ రూపు తెలిసిందిలే"
అంటూ పాడుకుంటాం.
"ఆమె ముఖం చంద్రబింబం"
వ్యాకరణ పాఠాలకు
ఇప్పుడు
కొత్త భాష్యాలు వచ్చే తరుణం
జాబిల్లి మర్మాలకు
లిట్మస్ పరీక్షల సమయం.

-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు

ఓ అందాల చందమామా!

ఓ అందాల చందమామా!
ఇప్పటివరకు నువ్వు
అందకుండా అల్లంత దూరాన
నిన్ను ఎప్పటికీ పట్టుకోలేమనే
ధీమాతో కన్నెపిల్లల మనసులు దోచి
మబ్బులచాటున
తోబూచులాడుతుంటావు
మనో వేదనతో వెతుక్కుంటుంటే
విరగబడి నవ్వుకుంటుంటావు
ఆకాశానికి
అసలైన అందగాడివనే గర్వంతో
నీ చల్లని వెన్నెల స్పర్శతో
మురిసి విరిసే కలువ పువ్వులు
ఒంటరిగా
విరహ వేదనను అనుభవిస్తుంటే
చాల్లే పొమ్మంటావు
రాహుకేతువులతో
రాసుకు పూసుకు తిరుగుతావు,
నీ చరిత్రపుటల్లో
దాగిన వాస్తవాలను
కరతాళధ్వనులూ ఆనందోత్సాహాలూ
మనం చందమామ దగ్గరకు చేరామని
మనుమడు అన్న సమయాన
నేననుకున్నా
అమ్మ చెప్పిన కల నెరవేరింది అని
మనసులోనే మాతృమూర్తికి
అంజలి ఘటించాను... !!.

-ఆచార్య అయ్యల సోమయాజుల ప్రసాద్

మామ దరి చేరిన వేళ

బాల్యంలో అమ్మ నాకు
అగ్రహారపు పెరట్లో
ఆకాశంలో ఉన్న నిన్ను చూపి
చూడు మామయ్య
ఎంత బాగున్నాడో అని
పాలు బువ్వ తినిపిస్తే
మారాం చేశా
మామయ్య దగ్గరకు తీసుకెళ్ళమని
అందనంత దూరంలో ఉన్నాడు
చదువుకుని
పెద్దయ్యాక వెళదాం అన్నది
ఈ రోజు నిజమైంది..!.
నా మనుమడు శాస్త్రవేత్తగా ఉండి
చంద్రయాన్ ప్రయోగం
విజయవంతమై
దక్షిణ ధృవం పై దిగినపుడు
ఏడు పదులవయస్సులో
కన్నార్పకుండా నేనే కాదు
దేశ, ప్రపంచ ప్రజలంతా చూసి
విజయవంతమైన
సమయాన

నాడుబి నేడు

నాడు:
ఉగ్గుపాలుతాగ గుక్క పట్టియునేడ్వ!
చందమామ కొరకు చంటి పిల్ల!
అమ్మ పిలవగాను ఆదమరిచిమామ!
అద్దమందు వచ్చినాడుకొనియె!!.

నేడు:
చందమామ రాకె జాబిల్లి రాబోకె!
మంచి కబురులన్ని నెంచిజూడ!
ల్యాండరెక్కి దిగిన ప్రజ్ఞానుకివ్వవే!
నిన్నుజేర వచ్చి నిలిచెదమ్ము!!.

- కనకయ్య మల్లముల

జేజేలు

జాబిల్లి!.. ఉహూ!
చందమామ.. అహా!
చంద్రుడు!!.. ఆ!!.
అమ్మ అనసూయమ్మకు కొడుకు!
శ్రీ దత్తాత్రేయ సోదరుడు!
దక్షుడి అల్లుడు!
ఇరువది ఏడు నక్షత్రాల
బహు భార్యా ప్రియుడు!
రోహిణిపై మోహుడై!
శాపగ్రస్తుడై!
క్షీణిస్తూ! వికసిస్తూ!
శివుడి జూటములో అర్ధ చంద్రమై!
చంద్రమౌళీశ్వరుడిని చేసాడు!
చందమామ!!.
ధరణిలో పురుడు పోసుకున్న
వనమూలికా వనానికి ఆయనే ఆధిక్యుడు!
మనిషి మనస్సు శాసించే దీప్తుడు!
చంద్రమండల మారాజు!
చందమామ!.. ఉహూ!
చంద్రుడు!!
సామాన్యుడు అసలే కాడు!!.
అందంగా ఉన్నాడని!
నిమ్మపండు రంగు మేను కలవాడని!
చల్లనివాడని!
అగుపించి.. అనిపించే!
వారందరికీ!
మామ! మట్టి మనిషేనని
రోబో వారు
తెలుగు గుండెల గూడుకట్టుకున్న
చందమామ అందమైన మామ గారి
ఛాయాచిత్రం విచిత్రంగా చెప్పింది!!
చంద్రమండలానికి ఆయనే రాజు!
తన అందానికి ఆయనే మారాజు!
ఖనిజ! ఇందన!
వనర జవన సంపదకు
ఆయనే భోగరాజు!!
నాదంటే.. నాదని!
మా'నవ' జాతి కుమ్ములాటల్లో!
మామ ఎలా ఉంటాడో!!
నాకు బెంగే!!
ప్రేమికులు!
కళాహృదయులు!
ఆయన వెలుగులో
ఆడి.. పాడే సముద్రపు అలలు!
వేదనమో! ఉల్లాసమో!
ఏమో!
ఆకర్షణా వికర్షణా సిద్ధాంత
విశ్వం పులకిస్తుందో!
పులిలా గాండ్రిస్తుందో!
ఏమో!
రేపటి తరం
విజ్ఞాన తరంగిణిలో
ఉయ్యాలో!
ఊపిరి ఆడని ఉద్రిక్తమో!
ఏమో!!
మచ్చలున్న
ఆనందపు కాంతికి
మచ్చలేని మారాజు!
అంధుకున్నాము!
అందంగానే ఉంచుదాము!!.
విశ్వంపై
మానవ మేధా ఉషోదయమో!
నాగరిక యుద్ధమో!
మానవ కళ్యాణమో!!
ఇంకా ఏమో!!
ధరణి తల్లి గుండెలో
ఎన్నో చిల్లులు!
సంపద అంతా గుళ్ళలు!
ఆ చందమామ గుండెల్లో
గునపాలు గుచ్చితే!
ఖనిజాల సేకరణలో
మానవ రియల్ ఎస్టేట్
వ్యాపారంలో!
జాబిల్లి ఖలేజా ఎమౌనో!
ఏమో!!.
అయినా!
జాబిల్లి అందుకున్న
మన భారత మేధస్సుకు
జోహార్లు!
ఇస్రో కృషికి జేజేలు!!.

-జె.నరసింహారావు

శాస్త్రవేత్తల దిగ్విజయం

నిరంతర మేధో సాగర మథనం
నిర్విరామ సమిష్టి కృషి ఫలితమే
నిలిపింది నేడు అగ్ర శిఖరాన
నిండార కనువిందు చేస్తూ
నెలరాజు పైన కాలిడింది భారతమ్మ
నలభై ఒక్క రోజుల పయనం
నలుదిశలా చాటింది ఘన కీర్తిని
నిశీధి కిరణాలను చీల్చుతూ
నిండు పున్నమిని తలపిస్తూ
నిగనిగలాడే వెండి సోయగాలతో
నిఖార్సైన విజయాన్ని తెచ్చిపెట్టే
ఇస్రో శాస్త్రవేత్తల
కఠోర పరిశ్రమ ఫలితం
మొట్టమొదట అడుగిడింది
భారత దేశ విక్రముడు
చందమామ పైన
చల్లగా దక్షిణ ధ్రువాన
పదహారు రోజుల పాటు
పరిభ్రమించి
శోధించి సాధిస్తాడట జల ఉనికిని
జగతిలో సాటిలేని
మేటి దేశమని చాటి చెప్పగా
దిగంతాలు దాటింది
దేశ దిగ్విజయ ఖ్యాతి.

-పత్తెం విజయ రాఖి

జయ పతాక

చేతికి అందాడు చందమామ నేడు
చందమామ కథలకు
ఇక చెల్లు చీటీ
బాల రామచంద్రుడికి
దర్పణమెందుకు
చందమామను చూసేందుకు
చందమామే
ఇలకు దిగిన వైభవం ఇప్పుడు
మానవ మేధస్సులో
మెరిసిన యోచన
సాకారం జాబిల్లి దక్షణధృవంపై
విజయాల విరిమాలలో జాబిల్లి
ఒకనాడు
ఊరు విడవాలంటే భయం
ప్రయాణపు ఎల్లలు
మారిపోతున్న వైనం
శూన్యమనే అంతరిక్షంలో
అద్భుతాలు నేడు
గ్రహాంతరయానంలో
మనిషి మేధస్సు
చందమామను చేరాలనే సాహసకృత్యం
నిరంతర శోధనలో మన భారతం
చేరుకున్నది ఇప్పుడు
జాబిల్లి దక్షిణధృవం
ఎగిరింది
త్రివర్ణ పతాక జయపతాకగా
భూమిపై ఖండాలు దాటి
ఖండాంతర వలసలు
రేపటినాటికి
గ్రహాంతర వలస వాదమేమో
మనిషి ఖండాల్లో వేసిన వలసవాదం
రేపటి నాటికి
ప్రతిదేశం పరిమళిస్తుందేమో
జాబిల్లిలోని
సహజసంపద వారసులుగా మనం
ఘనమైన ఘనకీర్తి ఖండిక
మన మకుటంలో
శాస్త్ర సాంకేతికలో
తీసిపోని ప్రగతి పరిమళం
రేపటి రేసుకై సంసిద్ధం మన వైనం
సాధించాలనే జిజ్ఞాసతో
జ్ఞాన చక్షువులు.

-లక్ష్మారెడ్డి పసుల

మామయ్యకిక చుక్కలే

అమ్మమ్మగారిల్లంటే
ప్రాణంపెట్టని మనిషుంటాడా..?
అమ్మమ్మగారి ఊరంటే
ఎగిరిగంతులేయని
మనసుంటుందా..?
అది గడ్డిగుడిసైనా
పూరిపాకైనా
నీడనిచ్చే చెట్టు లేకున్నా
గాలి ఆడని ప్రాంతమైనా
ఏసీ లేకున్నా
బోసిపోయి నిర్మానుష్యంగా ఉన్నా
పలకరించే వారు లేకున్నా
పస్తులు పడుకున్నా
అక్కడికి పోవాల్సిందే
ఆ ఆనందం మనసారా
పొందాల్సిందే
మేనమామతో గిల్లికజ్జాలాడాలి
కనిపించిందల్లా కొనియ్యమని
గారాలు పోవాలి
ఇబ్బందిగా బిక్కమొహమేసే
మామయ్యను చూసి
పకపకా నవ్వాలి.
ఈ కోరికలతోనే
తరతరాలనుండి
మామయ్య తీసుకెళ్ళమని
ఎంత అర్థించినా
నన్నుకాదన్నట్టే
నటిస్తుంటే ఏడుపొచ్చేది
దాంతోపాటే మామను చేరాలని
పట్టుదల పెరిగింది
తల్చుకుంటే
సాధ్యం కానిది లేదని
మమ్మల్ని పట్టించుకోని మామకు
పాకివ్వాలని
మెల్లిగా వెనుక నుండి చేరాం
తప్పించుకోను వీలివ్వక
ఒడిసిపట్టేశాం.
తరతరాల నుండి
మనసులోని ప్రశ్నలకు
సమాధానాలు తెల్సుకుంటాం
చెప్పనని మొండికేస్తే
రానేవచ్చాం
మేమేం గాలించి
తెలుసుకుంటాం.
ఐన వాళ్ళందరినీ రప్పించి
కార్తీక పౌర్ణమి జరుపుతాం
చేతచిక్కిన మామయ్యకు
చుక్కలు చూపిస్తాం.

-గుర్రాల వేంకటేశ్వర్లు

సువర్ణ అధ్యాయం

చందమామ రావే జాబిల్లిరావే
అని ఆనాడు పాడుకున్నాం
చందమామపై
విక్రమ్ ల్యాండర్ ను దింపి
నేడు దగ్గరయాం
ప్రజ్ఞాన్ రోవర్ ను నడిపించి
చందమామపై సంతకం చేశాం.
ఇది ఇస్రో అజెండా
చందమామ పై
ఆవిష్కరించింది భారత్ జెండా.
పరిసరాల్ని మర్చిపోయేంతగా
నిరంతర ఏకాగ్రతలో
నిమగ్నమవుతూ
తలపెట్టిన కార్యం తపస్సుగా
సంకల్పం సాధించే సాధనలో
పరిశోధనాలయానికే
అంకితమవుతూ
అవిరళమైన కృషి సలిపిన
మేధావులు మన శాస్త్రవేత్తలు.
సాకారమైన శుభతరుణం
దక్షిణధ్రువం పై
తారాడిన అద్భుతక్షణం
చేసింది విశ్వాన్ని విస్మయం
శాస్త్రవేత్తల సమష్టి కృషికి సంకేతం
ఇస్రో అద్భుత విజయం
అంతరిక్ష చరిత్రలో లిఖితమీ
సువర్ణ అధ్యాయం.

-ఎస్.సింహాచలం

రక్షా బంధనం

శుభములనొసగే
పవిత్ర శ్రావణమాసం..
యేతెంచెను రక్షా బంధనం
అను అపురూప పర్వదినం.

శుక్ల పక్ష పౌర్ణమి రోజున
వచ్చే రక్షాబంధనం
రాఖీ పండుగ అని పిలిచే
వ్యవహార నామం.

అన్న చెల్లెల్ల అక్కతమ్ముళ్ల
ఆత్మీయ బంధం గుర్తుగా
చేసుకునే రాఖీ పండగ పర్వదినం!.

సోదరుని హితవుకోరి
సోదరికట్టే రక్షాబంధనం
రక్షణ కల్పించునట వారికి
ఎల్లకాలం, అను నిత్యం.

రక్షకట్టిన అక్కాచెల్లికి
రక్షణ కల్పిస్తానని సంకల్పం,
అన్న తమ్ముళ్ల శ్రేయస్సు
కోరివారికికట్టే రాఖిబంధనం.

అక్కాచెల్లెల్ల ప్రేమ
అనురాగాలకు ప్రతీకం,
రాఖిలో దారం బంధానికి
చిహ్నం..అందులకే
రక్షణగా కట్టె రక్షాబంధనం.

అన్నదమ్ముల చేతికి రాఖిలను కట్టి
పెంపొందించుకునే ప్రేమానురాగం
పంచుకునే ఆత్మీయతభావం

కడవరకు కలిసి ఉండాలని తెలిపే
ఆత్మీయఅనురాగబంధం
తోడుగా నీడగా సదా ఎల్లకాలం కలిసి
ఉండాలని జరుపుకునే రక్షాబంధనం.

ఈ రాఖీ పండగ పర్వదినం అందరి
ఇంటా వెల్లివిరియాలి సంతోషం..!
సదా శుభములు నొసగి పంచాలి
అందరికీ ఆనందం..!!

-ఎన్.రాజేష్

రాఖీ పౌర్ణమి

సోదరి ప్రేమకు ప్రతి రూపం రాఖీ
సోదరుడిపై నిత్యం ప్రేమ ఆప్యాయతలు
చూపిస్తున్న రాఖీ పండుగ నాడు
సంవత్సరము మొత్తం పోగు చేసుకున్న
డబ్బుతో మంచి రాఖీ పువ్వు కొంటుంది.

ఆడపడుచులు ఎన్ని పనులు ఉన్న పక్కన
పెట్టి సంతోషముతో పుట్టింటికి ప్రయాణమై
తోబుట్టువులను కలుసుకుంటారు
బంధాలు, బంధుత్వాలకు ప్రతీక మన దేశం

సోదరుడు అక్క చెల్లి అంటూ అమ్మకు
ప్రతిరూపంగా కొలుస్తారు
ఏ ఇంట్లో అయినా అక్క తమ్ముడు, అన్న చెల్లి
దెబ్బలాడుకోవడం ఒకరు ఊరెలితే మరొకరిని
వదిలి ఉండకపోవటమే అనుబంధం

రాఖీ పండుగ పురాతనం నుంచి జరుపుతూ
అన్ని మతాల, కులాల వారు ఘనంగా
నిర్వహించుకునే పండుగ రాఖీ పౌర్ణమి

నేడు పెరిగిన పరిజ్ఞానంలో బంధాలు
కనుమరుగైపోతున్నాయి బంధం విలువైనది
మన దేశ ఐక్యతతోనే ముడిపడి ఉంది
బంధాలను కాపాడుకుందాం.....
దేశ ఐక్యతను చాటుదాం.....!

- మిద్దె సురేష్
9701209555

దైవ భావం ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలి.. పోచారం

నిజామాబాద్, ఆగష్టు 30:దైవభావం ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవడంతో సత్ప్రవర్తన కలగడం, మనశ్శాంతి కూడా కలుగుతుందని సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బాన్సువాడ పట్టణంలోని బీడీ వర్కర్స్ కాలనీలో ఎల్లమ్మ గుడి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. మనిషి జీవించేందుకు ప్రతి ఒక్కరికి ఎన్నో కష్టసుఖాలు ఎదురవుతూ ఉంటాయి.. కష్టం వచ్చినప్పుడు దేవుడా నా కష్టాలు గట్టెక్కించు అంటూ ప్రతి ఒక్కరం దేవుని వేడుకుంటూ ఉంటామన్నారు.

ప్రతిరోజు ఉదయాన్నే గుడికి వెళ్లి వస్తే ఎంతో మనసుకి ఆనందం కలగడంతో పాటు మనలో మంచి ప్రవర్తన కూడా వస్తుందన్నారు. ఆలయాల నిర్మాణాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రాధాన్యమిస్తున్నారని, వారి సహాయ సహకారాలతో తాను నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఆలయాల నిర్మాణాలకు నిధులను మంజూరు చేశానని స్పష్టం చేశారు. సభాపతి వెంట ఆర్డీఓ భుజంగరావు, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

యలమర్తి అనురాధకు గిడుగు పురస్కారం

స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి జిల్లా గ్రంథాలయం,గుడివాడ నందు ఆగస్టు 25వ తేదీన 11 గంటలకు జరిగిన గిడుగు జయంతి వారోత్సవాల్లో భాగంగా భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన సభలో తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డిఆర్బి ప్రసాద్ గారు ప్రముఖ రచయిత్రి,హైదరాబాద్ నివాసి,శ్రీమతి యలమర్తి అనూరాధకు 2023 గిడుగు పురస్కారాన్ని ప్రధానం చేశారు.సాహితీ అభిలాషకులు జిల్లా పశువు వైద్య శాఖ అధికారి డాక్టర్ ఎంఎస్ఏ దివాకర్ గారి చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది.వారు మాట్లాడుతూ గిడుగు వేసిన పునాది దినదిన ప్రవర్తమానమై జనబాహులం లోకి చేరి వ్యవహారిక భాష విలువను మరింత పెంచిందని అన్నారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత అనూరాధ మాట్లాడుతూ రచయిత్రిగా ఈ పురస్కారము,ఈ రచనలు గిడుగు గారు ప్రసాదించిన బహుమతి అన్నారు. మోకా మాధవరావు,గాదె మోహన్ బాబు,లాల్ బహదూర్ శాస్త్రి,చింతలూరి సత్యన్నారాయణ,కె. సుమలత,కొత్త మురళీకృష్ణ,బొగ్గరపు తిరుపతయ్య, సత్యనారాయణ,గొల్లపల్లి కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు

తారా పథం

ఇంద్రజాలం మహేంద్రజాలం
అనితర సాధ్య మా చంద్రయానం.
మనం చదివిన చందమామ కథలు
పఠనాసక్తి నిండిన బొమ్మరిల్లు పుటలు
పిల్లలకు ఆనందాల హరివిల్లులు
ప్రబోధనీతో తిరగేసిన
గొప్ప విజ్ఞాన గ్రంథాలు.
ఎల్లల్లేని ఉల్లనీ సవ్వడి ఊపిరి పోసుకున్న
శాస్త్రవేత్తల సంఘటిత శక్తి ఆవిర్భావం
వినుతికెక్కే నేడు మానవమేదో మథనం
మన చేజిక్కిన చంద్రయాన ప్రయాణం.
పిడికిట బంధించిన మానవ ప్రయత్నం
నరుడే పురహరుడై సాధించిన జయం
(ద్వితీయ)
సఫలీకృత మీ మానవ శక్తి
విజయపథం
చల్లని రాజు వెన్నెల లేదు
మనవాడయ్యి,
ఘనా ఘనతరమై
వెన్నెల చేరిన విజయం
నెలరాజును
పిడికిట పట్టిన విజయం
రేరాజు స్పర్శాంఘనాల
ఘన విజయం
వినువీధి కేతనమై
ఎగసి గెల్చిన తారాపథం
భరత జాతి
ఖ్యాతి నిలిపిన విజయం.

-విజయ కుమారి

మేరా భారత్ మహాన్

గోరు ముద్దల వేళలో
గో ధూళి వేళలో
అమ్మ అన్నం పెట్టే వేళ
బిడ్డ మారాం చేసే వేళ.
చందమామ రావే ...
జాబిల్లి రావే...అంటూ
అమ్మ పిలవగానే వచ్చి
బుజ్జాయి బొజ్జ నింపిపోయే.
అందరాని చందమామను
అందుకోను ప్రయత్నం
అమెరికా రష్యా చైనాలు
అందుకొనెను ఆ లక్ష్యం.
అతి తక్కువ ఖర్చుతో
భారత్ మూడో యత్నం
అచ్చెరువొందే రీతిలో
అందిపుచ్చుకొనెను విజయం.
చంద్రుని దక్షిణ ధృవాన్ని
చేరినట్టి ప్రథములం
అంతరిక్ష రంగంలో
అసలైన విజేతలం
దేశ నాయకుల దివ్య ప్రోత్సాహం
శాస్త్ర వేత్తల కృషి ముదావహం
జయహో జయహో చంద్రయాన్
మేరా భారత్ మహాన్

-తంగెళ్ళపల్లి ఆనందాచారి
9848683377

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.